Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 89 పేజీలు 8 వెల : 5 శనివారం 27 సెప్టెంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను



ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489




హైదరాబాద్ వర్షానికి

## మూసీకి వరద

మూసారాంబాగ్ వద్ద రాకపోకలు నిషేధం

మంచిరేవుల వద్ద నిలిచిపోయిన రాకపోకలు



ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా వ్యాఖ్యలేంటి?

వ్యక్తిగత అంశాల్ని సభలో ప్రస్తావించడమా!

పార్టీ సమావేశం అనుకుంటున్నారా..

కొందరు ఎమ్మెల్యేల తీరుపై సీఎం ఆగ్రహం

సుధీర్‌రెడ్డి, కూన రవికుమార్‌లకు క్లాస్

బొండా ఉమా వ్యాఖ్యలపైనా మండిపాటు

# శాసనసభలో ఏం మాట్లాడాలో తెలీదా?

అమరావతి :శాసనసభలో తెదేపా ఎమ్మెల్యేలు కొందరు వ్యక్తిగత ఎజెండాలతో వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా వ్యవహరించడం, ఇష్టానుసారం మాట్లాడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నారు. శుక్రవారం ఉదయం కొందరు మంత్రుల దగ్గర ఆయన ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం సాయంత్రం సభ వాయిదా పడ్డాక తనను కలిసేందుకు వచ్చిన ఎమ్మెల్యేలు కూన రవికుమార్, బొజ్జల సుధీర్‌రెడ్డిలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీలో ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో తెలీదా? అని వారిద్దరికీ ఆయన క్లాస్ తీసుకున్నారు. సభ్యులు అలా వ్యవహరిస్తుంటే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా వారిని నియంత్రించాలి కదా.. అని అక్కడే ఉన్న పల్లా శ్రీనివాస్‌కు గట్టిగా చెప్పినట్లు తెలిసింది. గురువారం శాంతిభద్రతల అంశంపై చర్చ సందర్భంగా.. సుధీర్‌రెడ్డి తదితరులు వ్యక్తిగత అంశాల్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని నిలదీసేలా మాట్లాడటం, శాంతిభద్రతల నిర్వహణ ప్రభుత్వానికి చేతకావడం లేదన్నట్లుగా కొందరు సీనియర్ సభ్యులు వ్యాఖ్యానించడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కాలుష్య నియంత్రణ మండలి వ్యవహారంలో బొండా ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేలా చేసిన వ్యాఖ్యలపైనా సీఎం మండిపడినట్లు తెలిసింది. 'పార్టీ ఎమ్మెల్యేలు కొందరు గీత దాటి మాట్లాడుతున్నారు. అది అసెంబ్లీ అనుకుంటున్నారా? పార్టీ సమావేశం అనుకుంటున్నారా? ప్రజల సమస్యల గురించి చర్చించాల్సిన చోట వ్యక్తిగత అంశాల ప్రస్తావనేంటి? ఒక సీఐ బదిలీ గురించి సుధీర్‌రెడ్డి సభలో ప్రభుత్వాన్ని తప్పుబడుతూ మాట్లాడటమేంటి? అధికార పార్టీ సభ్యులం అనుకుంటున్నారా? ప్రతిపక్ష సభ్యులం అనుకుంటున్నారా? ఎంతో సీనియారిటీ ఉన్న సభ్యులు కూడా పరిధులు దాటి వ్యవహరించడమేంటి?' అని సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తెదేపా శాసనసభాపక్ష సమావేశం పెట్టాలని, సభ్యులకు అక్కడే గట్టిగా చెబుతానని ఆయన ఆదేశించినట్టు సమాచారం. కానీ శనివారం సాయంత్రం వరకు శాసనసభ సమావేశం ఉండటం, ముఖ్యమంత్రి వేరే కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండటంతో ఆ నిర్ణయాన్ని విరమించుకున్నారు.

బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికే

## సిగ్గు పడుతున్నాం



స్పీకర్ ఎందుకు వారించలేక పోయారో

మాజీసిఎం, నటుడు చిరంజీవిని అవమానించినా లెక్కలేదా

మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం

2లో..

## చిరంజీవిని తిడితే పవన్ స్పందించరా



జనసేన కూడా ఎందుకు మౌనం వహించింది

బాలకృష్ణ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోలేదా

వైకాపా నేత, మాజీమంతరి జోగి రమేశ్ విమర్శలు

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. ప్రజల గొంతు నులుముతున్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. చేతగాని, చవట, సన్నాసి ప్రభుత్వం చంద్రబాబుదని మండిపడ్డారు.

2లో..



2లో..

# ఉల్లి దండతో షర్మిల యాత్ర

## సిఎం చంద్రబాబును కలిసేందుకు యత్నం అడ్డుకున్న పోలీసులు

'రైతన్నకు అండగా కాంగ్రెస్' కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎంను కలిసేందుకు ఏపీ కాంగ్రెస్ కార్యాలయం నుంచి వైఎస్ షర్మిల బయదేరారు. మెడలో ఉల్లిపాయల మాల వేసుకుని ట్రాక్టర్ ఎక్కారు. ట్రాక్టర్‌తోనే రోడ్డు మీదకు వెళ్లే ప్రయత్నం చేయగా.. అనుమతి లేదంటూ పోలీసులు ఆమెను అడ్డుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక

# నిర్ణయం

బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జిఓ జారీ

కమిటీ సిఫారసులను ఆమోదించిన ప్రభుత్వం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు

ఉన్నతాధికారుల తో ఎన్నికల సంఘం భేటీ



ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది

2లో..

## మోగనున్న 'స్థానిక' నగారా!

బీసీ రిజర్వేషన్లపై ఉత్తర్వుల నేపథ్యంలో మార్గం సుగమం

అధికారులతో సమీక్షించిన సీఎం

ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్!

వార్డులు, గ్రామాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, స్ట్రాంగ్ రూంలు, ఎన్నికల సిబ్బంది వివరాలను అధికారులు తెలియజేయనున్నారు. దీని ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూల్‌పై నిర్ణయం



2లో..



# హైదరాబాద్‌లో కుండపోత వర్షం..

## భారీ వర్ష సూచన.. తెలంగాణ వ్యాప్తంగా రెడ్ అలర్ట్

హైదరాబాద్: మహారాష్ట్ర నుంచి తెలంగాణ, కర్ణాటక మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 3.1కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో తెలంగాణలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించారు. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో 21 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. మరోవైపు బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది.వాయవ్య, మధ్య బంగాళాఖాతం సమీపంలో పూరీ తీరానికి దక్షిణ ఆగ్నేయంగా 60కి.మీ దూరంలో, గోపాల్‌పూర్‌నకు తూర్పుదిశలో కేంద్రీకృతమైంది. క్రమంగా వాయవ్య దిశగా పయనిస్తోంది. పూరీ, కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, అన్ని జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆయా జిల్లాల్లో 12 నుంచి 20 సెం.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. రాయలసీమలో 5-10 సెం.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తీరం వెంబడి గంటకు 40-60కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది



## అరెస్టుకు భయపడేది లేదు: కెటిఆర్



## రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

అప్రమత్తం అయిన ప్రభుత్వం

అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్

# రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

హైదరాబాద్:రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు– సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి గారు శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో –టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టు–కొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయం సమీపంలోని లోతట్టు– ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు– వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు– ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో–లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు– చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీ–మ్‌లను, అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు.

# హైదరాబాద్ వర్షానికి మూసీకి వరద

హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం మరోసారి భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. జంటజలాశయాలు, హుస్సేన్ సాగర్ పూర్తిగా నిండిపోయాయి. దీంతో గేట్లు ఎత్తి నీటిని వదిలారు. ఈ క్రమంలో మరోమారు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రోడ్లపై భారీ వర్షం వల్ల మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలను.. పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు వదలడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లు ఏర్పాటు– చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి వైపు దారి మళ్లించారు.

ఎగువన కురుస్తున్న కుండపోత వర్షాలతో జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లోకి భారీగా వరద నీరు చేరుతోంది. ఈసా, మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి. గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీలోకి వదులుతున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు– 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మంచిరేవుల గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాకాలం వచ్చిందంటే గండిపేట జలాశయం గేట్లు– ఎత్తడం, తద్వారా మూసీలోకి భారీ వరద ప్రవాహం కారణంగా నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోవడం మంచిరేవుల గ్రామ ప్రజలకు శాపంగా మారింది. మూసీ నదిపై నాలుగు చోట్ల కల్వర్టులు ఉన్నా.. అన్నీ కూడా లో లెవెల్‌లో ఉండడంతో గండిపేట జలాశయం నాలుగు గేట్లు– ఎత్తి నీటిని విడుదల చేసిన వెంటనే ఈ కల్వర్టులపై నుంచి వరద ప్రవాహం ఉంటుంది. ఈ క్రమంలో.. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు కల్వర్టులపై నుంచి రాకపోకలు నిలిపివేసారు. ఈ పరిణామం.. మంచిరేవుల గ్రామస్తులకు ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో పెద్ద తలనొప్పిగా మారింది. ఉద్యోగాలు, ఉపాధి కోసం బయటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి చేరుకోవడానికి 4, 5 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ఇంటికి చేరుకోవాల్సి వస్తుంది. ఈ సమస్యను అధిగమించేందుకు నార్సింగి, మంచి రేవుల

గ్రామాల మధ్యన ప్రస్తుతం ఉన్న కల్వర్టు స్థానంలో పది అడుగుల ఎత్తులో బ్రిడ్జి నిర్మించేందుకు అధికారులు రూ. 40 కోట్లతో ప్రతిపాదనలు చేసి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా మంచి రేవుల గ్రామ ప్రజల సమస్యను గుర్తించి నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అరెస్టుకు భయపడేది లేదు: కెటిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్26(ఆర్ఎన్ఎ): టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్ట్రాంరగ్ కౌంటర్ ఇచ్చారు.శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తన అరెస్టుపై కాంగ్రెస్ నేతలు కలలు కంటున్నారని కేటీఆర్ విమర్శించారు. తన అరెస్టు కోసం కాంగ్రెస్ నేతలు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. అరెస్టు చేసుకోండి... అరెస్టు భయం తనకు లేదని స్పష్టం చేశారు. . తన అరెస్టుతో సీఎం రేవంత్‌రెడ్డికి పైశాచిక ఆనందం తప్ప మరొకటి రాదని కేటీఆర్ మండిపడ్డారు. తాను ఏ తప్పు చేయలేదని... ఏం చేసుకుంటారో చేసుకోవాలని సవాల్ విసిరారు. తనతో రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ టెస్ట్‌కు రావాలని ఛాలెంజ్ చేశారు కేటీఆర్. ఏసీబీ కేసు తనపై ఉందని... రేవంత్‌రెడ్డిపైనా ఏసీబీ కేసుందని గుర్తుచేశారు. ఆర్ఎస్ బ్రదర్స్‌కు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. ఆర్ఎస్ బ్రదర్స్‌కు తాను ఏ కారులో తిరుగుతున్నానో మాత్రమే కావాలని ఎద్దేవా చేశారు.

## బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికే సిగ్గు పడుతున్నాం

అమరావతి:అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికి సిగ్గుపడుతున్నాం అని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. బాలయ్య అసెంబ్లీలో మామూలుగా ఉన్నాడా? అని ప్రశ్నించారు. మాజీ సీఎం వైఎస్ జగన్, చిత్ర పరిశ్రమలో ముఖ్య హీరో చిరంజీవిని అవమానించడం సరికాదని మండిపడ్డారు. మండలి చైర్‌లో ఒక దళితుడు కూర్చున్నాడని అవమానించాలని చూస్తున్నారన్నారు. రాజ్యాంగంలో ప్రతీ ఒక్కరికీ ప్రతిపాదించిన హక్కులు కాపాడాలని, కానీ చట్టసభల్లో ఇలా జరగటం దురదృష్టకరం అని మండలి విపక్షనేత బొత్స పేర్కొన్నారు. సభలో నారా లోకేష్ మమ్మల్ని ఎవరేం పీకుతారు అన్నారు. వాళ్ళ వ్యవహారశైలి అలాగే ఉంది. మాజీ ముఖ్యమంత్రి అన్నా గౌరవం లేదు, సినీ పరిశ్రమకు చెందిన మాజీ కేంద్ర మంత్రి అన్న గౌరవం లేదు. బాలకృష్ణ పెద్ద పూడింగి అనుకుంటున్నారు. ఏం చూసి మీ అహంభావం. వాళ్ళ పార్టీ నుంచి ఇంతవరకు వివరణ లేదు. స్పీకర్ చాలా పెద్ద మాటలు మాట్లాడుతాడు.. ఎందుకు స్పందించలేదు. ఒక మాజీ సీఎం, చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తిని అవమానిస్తే పట్టించుకోరా?. మేం కేవలం సభా సంప్రదాయాల గురించి మాట్లాడుతున్నాం. చిరంజీవికి అవమానిస్తే జనసేన ఎందుకు స్పందించలేదనేది మాకు అనవసరం, వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని బొత్స అన్నారు. శాసనసభ, మండలిని ఏ ప్రభుత్వం కూడా స్వప్రయోజనాల కోసం చూడలేదు. చంద్రబాబు నాయకత్వంలో ఉభయ సభలను తమ జేబు సంస్థగా చూస్తున్నారు. మండలి సభ్యులకు రాజ్యాంగ పరంగా వచ్చే హక్కులు ఇవ్వటం లేదు. మండలి చైర్మన్ కు కూడా ప్రోటోకాల్ కూడా ఇవ్వటం లేదు.

# చిరంజీవిని తిడితే పవన్ స్పందించరా

విజయవాడ: చిరంజీవిని బాలకృష్ణ అసెంబ్లీలో తిడితే పవన్ కళ్యాణ్ ఎందుకు

స్పందించలేదని మాజీమంత్రి జోగి రమేశ్ అన్నారు. పవన్ సినిమాల్లోనూ, రాజకీయంగా ఎదగటానికి చిరంజీవే కారణం. మరి అలాంటి చిరంజీవిని తిడితే పవన్, జనసేన ఎందుకు స్పందించలేదన్నారు. . చిరంజీవిపై ఏమాత్రం అభిమానం ఉన్నా వెంటనే పవన్ కళ్యాణ్ స్పందించాలి. జగన్ సినిమా వాళ్లను ఎంత గౌరవించారో ఆరోజు వచ్చిన ఆ సినీ ప్రముఖులనే అడగాలని జోగి రమేష్ ఫైర్ అయ్యారు.

సోషల్ మీడియా యాక్టివిస్టు సవీంద్రారెడ్డి అక్రమ అరెస్ట్ కేసు సీబీఐకి అప్పగించటం శుభపరిణామం అని వైసీపీ మాజీమంత్రి జోగి రమేష్ అన్నారు. ప్రజల గొంతు నులుమే సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు అని.. లీగల్‌గా, టెక్నికల్‌గా తప్పులు చేయటంలో చంద్రబాబు నేర్పరి అని విమర్శించారు. నేరాలు చేసి ఎలా తప్పించుకోవాలో కూటమి నేతలకు చంద్రబాబు నేర్పుతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో వైఎస్ జగన్ నామస్మరణే తప్ప.. మరేమీ కనపడటం లేదని మండిపడ్డారు. ప్రజల మేలు కోసం అసెంబ్లీలో ఎలాంటి చర్చ జరగటం లేదని జోగి రమేష్ పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. ప్రజల గొంతు నులుముతున్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. చేతగాని, చవట, సన్నాసి ప్రభుత్వం చంద్రబాబుదని మండిపడ్డారు. 16 నెలల తన పాలనపై చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడతారనుకున్నాం కానీ మోసం చేసినప్పుడు దొరక్కుండా లీగల్‌గా, టెక్నికల్‌గా ఎలా తప్పించుకోవాలో వివరించారు.

# ఉల్లి దండతో షర్మిల యాత్ర



విజయవాడ: రైతు సమస్యల పరిష్కారం కోసం సీఎం చంద్రబాబును కలసి వినతిపత్రం అందజేస్తానని బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. మధ్యాహ్నం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో 'రైతన్నకు అండగా కాంగ్రెస్' కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎంను కలిసేందుకు ఏపీ కాంగ్రెస్ కార్యాలయం నుంచి వైఎస్ షర్మిల బయదేరారు. మెడలో ఉల్లిపాయల మాల వేసుకుని ట్రాక్టర్ ఎక్కారు. ట్రాక్టర్‌తోనే రోడ్డు మీదకు వెళ్లే ప్రయత్నం చేయగా.. అనుమతి లేదంటూ పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. రైతుల గురించి ఎవరూ ఏపీలో మాట్లాడటం లేదు. ఒకప్పుడు రైతు గురించి వైఎస్ రాజశేఖర రెడ్డి పట్టించుకున్నారు. రాజశేఖర రెడ్డి రైతులకు రుణమాఫీ చేశారు. రైతులు ఆత్మహత్యల విషయంలో ఏపీ 3వ స్థానంలో ఉంది. ఏపీలో రైతుకు అసలు భరోసానే లేదు. మాటలే చెపుతున్నారు కానీ ఏమీ చేయడం లేదు. మిర్చి, పొగాకు, జొన్న, పత్తి రైతులకు గిట్టు–బాటు– ధర రావడం లేదు. ఉల్లిపాయకు 1200 రూపాయలు ఇస్తామన్నారు, 400 కూడా మార్కెట్ ధర రావడం లేదు. ఉల్లి పంట పారబోసుకుంటు–న్నారు. అసెంబ్లీకి వెళ్ళకుండా, సీఎం చంద్రబాబును కలవకుండా మమ్మల్ని అడ్డుకోవడానికి పోలీసులను మోహరించారు. చంద్రబాబుకు మెమొరాండం ఇవ్వాలి, పోలీసులు ఓవరాక్షన్ చేసి అడ్డుకోవద్దు. యూరియా కూడా తెచ్చుకునే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు.

# ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్తులు

**అర్ధరాత్రి వరకు దర్శన సౌకర్యం**

విజయవాడ: ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 5వ రోజు అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6 గంటల వరకు 90 వేల మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారని ఆలయ ఈవో శీనా నాయక్ తెలిపారు. రద్దీ కొనసాగడంతో పాటు వేలాదిమంది క్యూలైన్‌లో వేచి ఉండడంతో అర్ధరాత్రి 12.30 గంటలకు దర్శనానికి భక్తులను అనుమతిచ్చామని చెప్పారు. అనుకున్నదానికంటే అధికంగా రద్దీ ఉందని, భక్తులు సంతోషంగా క్యూ లైన్లలో వచ్చి దర్శనం చేసుకుంటున్నారని చెప్పారు. వీఐపీలు వచ్చే క్రమంలో సామాన్య భక్తులు కొంత ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమేనని ఈవో వ్యాఖ్యానించారు. వీఐపీలకు కేటాయించిన సమయంలో వారిని ఆలయ సిబ్బంది తీసుకెళ్లి దర్శనం కల్పిస్తున్నారని తెలిపారు. సమయం దాటాక వచ్చే వీఐపీలు బంగారు వాకిలి నుంచే దర్శనం చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న సమస్యలను అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. ఇవాళ ఆర్జితసేవలు, ప్రసాదాలు, ఇతర సేవల ద్వారా రూ.28,21,637లు ఆదాయం వచ్చిందని వివరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం




హైదరాబాద్: తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243%ఙ, 243ు%తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లుకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న BC కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, SC, ST, BCలకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ BC కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% BC కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్–కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000౦) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

## మోగనున్న 'స్థానిక' నగారా!




హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సన్నాహాల కోసం ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కీలక సమావేశం ఏర్పాటుచేసింది. ఇందులో ఎన్నికల షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్, ఆ తర్వాత నోటిఫికేషన్ జారీ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. శుక్రవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి బీసీ సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ కోసం ముందుకెళ్లాలని, ఎన్నికల సంఘానికి ఈ మేరకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దీనికి అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు ఇవ్వగా... దీన్ని పంచాయతీరాజ్ అధికారులు రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించారు. మరోవైపు వార్డులు, గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, ఎంపీపీ, జడ్పీ ఛైర్‌పర్సన్ రిజర్వేషన్ల ఖరారుపైనా పంచాయతీరాజ్ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది.

**సన్నద్ధతపై సమావేశం**

రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం ఉదయం స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధతపై ప్రభుత్వపరంగా సమాచారాన్ని సీఎస్, డీజీపీ వివరించనున్నారు. వార్డులు, గ్రామాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, స్ట్రాంగ్ రూంలు, ఎన్నికల సిబ్బంది వివరాలను అధికారులు తెలియజేయనున్నారు. దీని ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకోనుంది.

**నేడు మహిళా రిజర్వేషన్ల ఖరారు**

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే వార్డులు, గ్రామాలు, మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలవారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసింది. రిజర్వ్‌డ్ స్థానాల్లో 50 శాతం స్థానాలను మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో శనివారం ఎంపిక చేస్తారు. మహిళా జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలను రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ హైదరాబాద్‌లో, మహిళా జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కలెక్టర్లు జిల్లా స్థాయిలో ఎంపిక చేస్తారు. ఎంపీడీవోలు వార్డులు, ఆర్డీవోలు గ్రామపంచాయతీలు, ఎంపీటీసీ స్థానాల్లో మహిళా రిజర్వేషన్ స్థానాలను ఎంపిక చేస్తారు. ఈ మేరకు రాజకీయ పార్టీలకు సమాచారం అందించారు. మహిళా రిజర్వేషన్ల ఖరారు అనంతరం వీటితోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లన్నింటికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ శనివారమే జారీ చేస్తారు.

# కోల్ ఇండియా కార్మికులకు లక్ష

న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దార్శనిక మార్గదర్శకత్వంలో కీలక మైలురాళ్లను సాధించామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ప్రతి కార్మికుడి సహకారాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (%ూ=%) ఆమోదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి కార్మికుడు వారి అంకితభావం, అవిశ్రాంత కృషికి బహుమతిగా రూ. 1,03,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఉద్యోగులకు బీమా కవర్ రూ. 1 కోటి వరకు గణనీయంగా పెంపు. ఇది కుటుంబాలకు బలమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు.మొదటిసారిగా, శాశ్వత ఉద్యోగులు కాని వారికి బీమా కవర్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సమగ్ర సంక్షేమం వైపు ఒక సమగ్ర అడుగును సూచిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.కోల్ ఇండియా లిమిటెడ్ , దాని అనుబంధ సంస్థలలో, కార్మికుడి వరకు, సమానత్వం, ఐక్యత, కోల్ పరివార్ ఒక గుర్తింపును సూచిస్తూ యూనిఫాం డ్రెస్ కోడ్ పరిచయం. ఎక్స్–గ్రేషియా పరిహారాన్ని రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచారు. ఇది కష్ట సమయాల్లో కుటుంబాలను ఆదుకోవాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పండుగ సీజన్ ప్రారంభంలో వస్తున్న ఈ ప్రకటన, ప్రతి కార్మికుడి గౌరవం, సంక్షేమంతో అభివృద్ధి ముడిపడి ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇది కేవలం ఆర్థిక బహుమతి మాత్రమే కాదు, దేశానికి ఇంధనంగా నిలిచే బొగ్గు పరివార్‌కు గుర్తింపు, కృతజ్ఞత, సాధికారత సందేశమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వం, విధానాలలో ప్రజలను హృదయంలో ఉంచడానికి మార్గనిర్దేశం చేసింది. పనితీరులో దృఢంగా ఉండటమే కాకుండా కరుణ స్ఫూర్తితో కూడిన రంగాన్ని నిర్మించడానికి మోదీ దిశానిర్దేశం స్ఫూర్తినిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశ బలం దాని కార్మికుల ఐక్యత, దాని దృక్పథంలోని స్పష్టతలో ఉందని బొగ్గు పరివార్ కలిసి నిరూపించింది. మన సోదరభావంలోని ప్రతి సభ్యునికి కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, బలమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారుప్రధాని మోదీ చెప్పినట్లుగా, "సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం ద్వారా మార్గనిర్దేశం చేసిన భారతదేశం ఇప్పుడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి పట్టు నుండి విముక్తి పొందేలా సహాయపడే స్థితిలో ఉంది." ఈ మాటలు బొగ్గు రంగం పురోగతి, సంక్షేమం రెండింటికీ మూలస్తంభంగా ఉండేలా చూసుకుంటూ, నూతన దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు స్ఫూర్తినిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# నాటో చీఫ్? వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తం

న్యూఢిల్లీ: నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె వ్యాఖ్యలకు భారత్? స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకువెళ్తున్నారనే అంశం గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని మోదీ ఆరా తీసినట్లు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని భారత విదేశాంగ శాఖ శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్? యుద్ధం విషయంలో ఎలాంటి చర్చలు జరగలేదని, భవిష్యత్తులో ఇలాంటివి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది.ఉక్రెయిన్? యుద్ధంపై భారత ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్? మాట్లాడుకున్నట్లు నాటో చీఫ్? మార్క్ రుటే చేసిన వ్యాఖ్యలు చూశాం. అవన్నీ కూడా పూర్తిగా అవాస్తం, నిరాధారమైనవి. ఏ సమయంలో కూడా ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్?తో ఈ విషయంపై మాట్లాడలేదు. అసలు ఇలాంటి చర్చలే జరగలేదు. నాటో లాంటి కీలక సంస్థల నాయకులు బహిరంగంగా మాట్లాడేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రధాని మోదీపై నిరాధార, ఊహజనిత వ్యాఖ్యలు చేయడం ఆమోదనీయం కాదు. ఇంతకుముందు చెప్పినట్లుగానే భారతీయ వినియోగదారులకు తక్కువ ధరకు అందేలా ఇంధన దిగుమతులు చేసుకుంటాం. భారత జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాని తెలిపారు. అంతకుముందు ఉక్రెయిన్ యుద్ధంపై నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన, ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకువెళ్తున్నారనే అంశం గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని మోదీ ఆరా తీసినట్లు చెప్పారు. రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్‌పై సుంకాల భారం పడటంతో పుతిన్ భవిష్యత్ వ్యూహాల గురించి అడిగి తెలుసుకున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. "భారత్‌పై అమెరికా విధిస్తోన్న సుంకాలు రష్యాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్ సుంకాలతో ఇబ్బందులు పడుతోంది. దీంతో పుతిన్‌కు భారత్? నుంచి ఫోన్ వెళ్లింది. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకు వెళ్లనున్నారనే దానిపై పుతిన్‌ను నరేంద్ర మోదీ ఆరా తీశారు" అని రుటే అన్నారు. మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై మొదటగా 25శాతం సుంకాలు విధించింది అమెరికా. ఆ తర్వాత వాటిపై మరో 25శాతం పెనాల్టీ విధించి మొత్తం 50శాతానికి చేసింది. ఇలా కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలు నిధులు సమకూరుస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విమర్శిస్తున్నారు. రష్యా కూడా యుద్ధాన్ని ముగించడానికి సిద్ధంగా లేదని, ఈ రక్తపాతాన్ని ఆపేందుకు మరిన్ని శక్తివంతమైన సుంకాలను విధించడానికి సిద్ధమవుతున్నానని తెలిపారు. నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం షాక్‌కు గురిచేస్తుందని ట్రంప్? ఇప్పటికే పలుమార్లు అసహనం వ్యక్తంచేశారు.

ఉత్తేజిత దినపత్రిక



# లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. సెన్సెక్స్ 318 పాయింట్లు జంప్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 77,319.50 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,895.51 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 77,319.50 పాయింట్ల గరిష్ఠానికి చేరింది.

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 77,319.50 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,895.51 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 77,319.50 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 318.74 పాయింట్లు పెరిగి.. 77,042.82 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 98.60 పెరిగి.. 23,311.80 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2669 షేర్లు లాభపడ్డాయి. మరో 1,132 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్ ఉన్నాయి. ట్రెంట్, టాటా కన్స్యూమర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెసీఎల్ టెక్, విప్రో నష్టపోయాయి.

బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.4 శాతం పెరిగింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ, ఆటో 0.5 నుంచి 2.5 శాతం పెరిగాయి.



# 'హిండెన్‌బర్గ్' పేరు వెనుక కథ ఏమిటో తెలుసా..?

అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ కు ఆ పేరు ఎలా వచ్చిందో తెలుసా..?

'హిండెన్‌బర్గ్' పేరు వెనుక కథ ఏమిటో తెలుసా..?

సంచలన ఆరోపణలతో వార్తల్లో నిలిచిన అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూతపడిన విషయం తెలిసిందే. బడా వ్యాపార సంస్థలకు వణకుపుట్టించిన ఈ సంస్థకు 'హిండెన్‌బర్గ్' అన్న పేరు ఎలా వచ్చిందో తెలుసా..? 'హిండెన్‌బర్గ్' అనేది జర్మనీకి చెందిన ప్రయాణికుల హైడ్రోజన్ ఎయిర్ షిప్ పేరు. 1937లో అమెరికాలోని న్యూజెర్సీలో ప్రమాదానికి గురైంది. 35 మంది మరణించారు. ఈ ప్రమాదానికి కారణం మానవ తప్పిదమే అని తర్వాత దర్యాప్తులో తేలింది. ఈ ఉదంతాన్ని ఉటంకిస్తూ.. హిండెన్‌బర్గ్ పేరును తమ సంస్థకు పెట్టడానికి గల కారణాన్ని అండర్సన్ వెబ్‌సైట్‌లో ఇలా వివరించారు. 'హిండెన్‌బర్గ్‌ఎయిర్ షిప్ దుర్ఘటన పూర్తిగా మానవుడు సృష్టించిన విపత్తు. మండే స్వభావం ఉన్న హైడ్రోజన్ నింపిన బెలూన్‌లో 100 మందిని ఎక్కించారు. గతంలో ఇలాంటి ఎయిర్‌షిప్‌లకు ప్రమాదాలు జరిగినా.. నిర్వాహకులు పట్టించుకోలేదు. మేము కూడా మానవులు ఉద్దేశపూర్వకంగా సృష్టించిన విపత్తులు మార్కెట్లో తిరుగుతుంటే వాటిని అన్వేషిస్తాం. అవి బాధితులను ఆకర్షించడానికి ముందే వాటిని వెలుగులోకి తీసుకొస్తాం' అని తెలిపారు.

# గురి పెడితే మటాషే.. ఏమిటీ హిండెన్‌బర్గ్..?

ఇది అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ. ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగందాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా హిండెన్‌బర్గ్‌ను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో హిండెన్‌బర్గ్ గురించి కొన్ని విషయాలు మీకోసం.. అమెరికాలోని న్యూయార్క్ కేంద్రంగా ఈ సంస్థ పనిచేస్తు న్నది. ప్రపంచవ్యాప్తంగా కంపెనీల్లో జరిగే అవకతవకలు, మోసాలను గుర్తించడం, పెట్టుబడులు, రుణాలు, డెరివేటీవ్‌లను విశ్లేషించడం దీని పని. ఆర్థికరంగంలో ఉద్దేశపూర్వకంగా సృష్టించే కృత్రిమ విపత్తు లను గుర్తించడమే తమ పని అని కంపెనీ వెబ్‌సైట్‌లో స్వయంగా వెల్లడించింది. అంతేకాదు ఈ కంపెనీ షార్ట్‌సెల్లింగ్‌లో కూడా పెట్టుబడులు పెడుతుంది.

**2017లో ఏర్పాటు**

'హిండెన్‌బర్గ్' కంపెనీని 2017లో నాథన్ అండర్సన్ (38) ఏర్పాటు చేశారు. అమెరికాలోని కనెక్టికట్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత కొన్నేళ్లు ఇజ్రాయెల్‌లోని జెరూసలెంలో అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేశాడు. తిరిగి అమెరికాకు వచ్చాక ఫ్యాక్ట్ సెట్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీ లో చేరాడు. కంపెనీల్లో జరిగే ఆర్థిక అవకతవకలను గుర్తించటంలో అండర్సన్‌కు మంచి పట్టు ఉంది. కార్పొరేట్ ప్రపంచంలో అతిపెద్ద కుంభకోణంగా చెప్పుకొనే బెర్నీ మడాఫ్ మోసపూరిత లావాదేవీల గుట్టును విప్పిన వారిలో ఒకరైన హరీ మార్కోపో లోస్‌తో కలిసి అండర్సన్ 'ప్లాటినం పార్ట్‌నర్స్' అనే సంస్థపై దర్యాప్తు కోసం కలిసి పనిచేశారు. ఇదే సమయంలో షార్ట్ సెల్లింగ్, పెట్టుబడులు, రుణాలు, డెరివేటీవ్ లను విశ్లేషించడం, ఆర్థిక మోసాల గురించి లోతుగా అధ్యయనం చేశాడు. ఆ తర్వాతే హిండెన్‌బర్గ్ కంపెనీని ఏర్పాటు చేశాడు.

**హిండెన్‌బర్గ్ నెట్‌వర్క్ ఏమిటి?**

హిండెన్‌బర్గ్ సంస్థలో వాస్తవంగా



పనిచేసేది తొమ్మింది మంది ఉద్యోగులే. అయినప్పటికీ, 60కి పైగా దేశాల్లోని మాజీ టాప్ బ్యూరోక్రాట్లు, కార్పొరేట్ కంపెనీ ఉద్యోగులు, ఆర్థిక సంస్థలతో 'హిండెన్‌బర్గ్ రీసెర్చ్'కు మంచి సంబంధాలు ఉన్నాయి. వికీలీక్స్, ఐసీఐజే నేతృత్వంలో బయటపడ్డ పాండోరా పేపర్స్, పెగాసస్, పనామా పేపర్స్ ఉదంతాల్లో కీలకపాత్ర పోషించిన టీమ్.. హిండెన్‌బర్గ్‌కు అనుబంధ సేవలు అందిస్తాయని వార్తలు వచ్చాయి.

**హిండెన్‌బర్గ్ విశ్వసనీయత ఏమిటి?**

హిండెన్‌బర్గ్ ఏదైనా కంపెనీని లక్ష్యంగా చేసుకొంటే తొలుత ఆరు నుంచి రెండేండ్ల కు పైగా ఆ కంపెనీకి సంబంధించిన పబ్లిక్ రికార్డులు, అంతర్గత కార్పొరేట్ పత్రాలను పరిశీలించి, కంపెనీ ప్రస్తుత, మాజీ ఉద్యోగుల ద్వారా సమాచారం సేకరిస్తుంది. ఆ తర్వాత హిండెన్‌బర్గ్‌తో కలిసి పనిచేసే బయటి బృందానికి వాటిని చేరవేస్తుంది. తర్వాత ఆ బృందం సదరు కంపెనీ షేర్లలో షార్ట్ పొజిషన్లు తీసుకొంటాయి. ఇలా.. అక్రమాలకు పాల్పడుతున్నట్టు అనుమానం ఉన్న కంపెనీలో పరోక్షంగా షేర్లను కొనుగోలు చేసి.. అసలు వాస్తవాలను రాబట్టడం హిండెన్‌బర్గ్ విధానం. ఇలా 2017 నుంచి ఇప్పటివరకూ 16కు పైగా కంపెనీలను లక్ష్యంగా చేసుకొని ఆయా కంపెనీలు అవకతవకలకు పాల్పడ్డట్టు హిండెన్‌బర్గ్ ఆరోపించింది. ఇందులో 99 శాతం కేసుల్లో (అదానీ గ్రూప్‌పై అంశం కాకుండా) ఆరోపణలు నిజమని రుజువైంది.

**దివాళా అంచుకు చేరాల్సిందే..**

2020లో అమెరికాలోని నికోలా మోటర్ కంపెనీపై హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక సంచలనంగా మారింది. నికోలా మోటర్ కంపెనీ పేర్కొన్నట్టు ఎలక్ట్రిక్ ట్రక్కుల వేగానికి సంబంధించి కొన్ని అనుమానాలు ఉన్నాయని, నిజాలు దాస్తూ.. ఇన్వెస్టర్లను, కస్టమర్లను సదరు కంపెనీ మోసపుచ్చుతున్నదని 'హిండెన్‌బర్గ్' ఆరోపించింది. కంపెనీలో అవకతవకలు జరిగినట్టు అనంతరం జరిపిన దర్యాప్తులో బయటపడటంతో కంపెనీ స్టాక్ విలువ 56 శాతం మేర పతనమైంది. 'హిండెన్‌బర్గ్' ఆరోపణలు సంచలనంగా మారడంతో అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) రంగంలోని దిగింది. తమ దర్యాప్తులోనూ కంపెనీలో మోసం జరిగినట్టు గుర్తించారు. దీంతో కంపెనీ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. కంపెనీ దివాళా తీసే స్థాయికి చేరింది. దీంతో సబ్సిడరీస్‌తో కలిపి కంపెనీ పేరును నికోలా కార్పొరేషన్‌గా మార్చారు. లార్డ్‌స్టోన్ మోటార్స్ కార్ప్ (యూఎస్), కండి (చైనా), క్లోవర్ హెల్త్ (యూఎస్), టెక్నోగ్లాస్ (కొలంబియా), ఆన్‌లైన్ బెట్టింగ్ ఆపరేటర్ 'డ్రాఫ్ట్‌కింగ్స్', జియోథర్మల్ పవర్‌ప్లాంట్స్ 'ఓర్మట్ టెక్నాలజీస్', ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ 'మెల్లెన్ టెక్నాలజీస్', చైనాకు చెందిన బ్లాక్‌చైన్, క్రిప్టోమైనింగ్ కంపెనీ 'ఎస్‌వోఎస్'లో అవకతవకలను హిండెన్‌బర్గ్ గుర్తించింది. అనంతర కాలంలో ఇవి దాదాపుగా నిజమేనని తేలింది.

**రూ.12 లక్షల కోట్లు ఆవిరి**

ఇక రెండేళ్ల క్రితం హిండెన్‌బర్గ్ రిసెర్చ్.. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..



ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకు న్నది.ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమిం చనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి తెర




గత 15 నెలలుగా ఇజ్రాయెల్-హమాస్ ఉగ్రవాదుల మధ్య జరుగుతున్న యుద్ధానికి తెరపడింది. ఇరు వర్గాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్టు బుధవారం మధ్యవర్తులు ప్రకటించారు. కొన్ని వారాల క్రితం నుంచి ఖతార్ రాజధానిలో ఎడతెరపి లేకుండా జరిగిన చర్చల అనంతరం ఈ కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని తెలిపారు.

కాల్పుల విరమణకు ఇరు వర్గాలు ఓకే

దోహా, జనవరి 15: గత 15 నెలలుగా ఇజ్రాయెల్-హమాస్ ఉగ్రవాదుల మధ్య జరుగుతున్న యుద్ధానికి తెరపడింది. ఇరు వర్గాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్టు బుధవారం మధ్యవర్తులు ప్రకటించారు. కొన్ని వారాల క్రితం నుంచి ఖతార్ రాజధానిలో ఎడతెరపి లేకుండా జరిగిన చర్చల అనంతరం ఈ కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా హమాస్ చేతిలో ఉన్న డజన్ల కొద్దీ బందీలను విడతల వారీగా విడుదల చేస్తారు. అలాగే ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న వందలాది పాలస్తీనా ఖైదీలను ఆ దేశం విడుదల చేస్తుంది. అలాగే గాజా యుద్ధం కారణంగా దేశం విడిచిపోయిన వేలాది మంది తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇజ్రాయెల్ అంగీకరించింది. అలాగే యుద్ధం కారణంగా ధ్వంసమైన ప్రాంతాలకు మానవతా దృష్టితో సాయం అందజేస్తుంది. ఒప్పందం జరిగిన విషయాన్ని ముగ్గురు అమెరికా అధికారులు, ఒక హమాస్ ప్రతినిధి నిర్ధారించగా, పూర్తి వివరాలు రావాల్సి ఉందని ఇజ్రాయెల్ సీనియర్ అధికారి తెలిపారు. పోలాండ్ సరిహద్దుల్లో రష్యా దాడులు

మాస్కో, జనవరి 15: ఇంధన రంగ సంస్థలే లక్ష్యంగా పోలాండ్ సరిహద్దు సమీపంలో ఉక్రెయిన్‌పై రష్యా వాయుసేన భీకర దాడులు చేసింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశాల మేరకు టీయూ-22, టీయూ-95 బాంబర్లు గత 24 గంటల్లో పోలాండ్ సరిహద్దు ప్రాంతంపై బాంబుల వర్షం కురిపించాయి. పలు క్షిపణులు పోలాండ్ సరిహద్దు ప్రాంతాల్లో పడటంతో అప్రమత్తమైన పోలాండ్‌లోని నాటో దళాలు బుధవారం ఎదురుదాడికి దిగాయి. భూతల ఆధారిత వాయుసేన, రాడార్ వ్యవస్థలను పూర్తిగా అప్రమత్తం చేసినట్టు పోలాండ్ తెలిపింది. ఇంధన మౌలిక రంగాలు లక్ష్యంగా మరోసారి ఉక్రెయిన్‌పై రష్యా వాయుసేన భారీ దాడులకు దిగినట్టు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎక్స్‌లో తెలిపారు. ఇంధన, గ్యాస్ సంస్థలు లక్ష్యంగా బాలిస్టిక్ క్షిపణులు సహా మొత్తం 40 మిస్సైల్స్‌ను తమపై రష్యా ప్రయోగిం చిందని, అందులో 30కు పైగా కూల్చివేసినట్టు తెలిపారు. రాత్రిపూట అదనంగా 70 రష్యా డ్రోన్లతో దాడి జరిగిందని చెప్పారు.

# సంపన్నుల ఆధిపత్యంపై జో బైడెన్ ఆందోళన

అమెరికాలో సంపన్నుల ఆధిపత్యం పెరుగుతోం దని ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ వార్నింగ్ ఇచ్చారు. అది ప్రమాదకరంగా మారుతోందన్నారు. జో బైడెన్ నుంచి మరికొన్ని రోజుల్లో కొత్తగా ఎన్నికైన ట్రంప్ దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో బైడెన్ చివరి ప్రసంగం చేశారు.

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఫేర్‌వెల్ ప్రసంగం చేశారు. అమెరికాలో సంపన్నుల ఆధిపత్యం పెరుగుతోందని వార్నింగ్ ఇచ్చారు. అది ప్రమాదకరంగా మారుతోంద న్నారు. దశాబ్దాల రాజకీయ కెరీర్‌కు స్వస్తి పలుకుతూ.. బైడెన్ మీడియాతో మాట్లాడారు. అత్యంత సంపన్నమైన, శక్తివంతమైన, ప్రభావంతమైన వ్యక్తుల చేతుల్లో అధికారం ఉన్నదని, ఇది యావత్తు ప్రజాస్వామ్యానికి ప్రమాదంగా మారుతోందని, మన ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛకు భంగం కలుగుతోందని బైడెన్ ఆందోళన వ్యక్తం చేశారు. 82 ఏళ్ల బైడెన్ శ్వేతసౌధం నుంచి చివరి టీవీ ప్రసంగం చేశారు. వాతావరణ మార్పులు, సోషల్ మీడియా దుష్ ప్రచారంపై వార్నింగ్ ఇచ్చారు.

తన సింగిల్ టర్మ్ పాలనలో సాధించిన ఘనతల గురించి ఆయన వివరించారు. ఉద్యోగాల కల్పన, మౌళికసదుపాయాలపై ఖర్చు, ఆరోగ్య పరిరక్షణ, కోవిడ్ నుంచి బయటపడడం, మళ్లీ దేశాన్ని నెంబర్ వన్ స్థానంలో ఎలా నిలిపారన్న అంశాలను ఆయన తన ప్రసంగంలో చెప్పారు. తాము చేసిన పని ఫలితాలు అందాలంటే ఇంకా సమయం పడుతుందన్నారు. మేం విత్తనాలు నాటామని, అవి పెరుగుతాయని, కొన్ని దశాబ్దాల పాటు ఆ పుష్పాలు వికసిస్తాయన్నారు.

అమెరికా ప్రజలపై సమాచార దాడి జరుగుతోందని, తప్పుడు సమాచారం ప్రచారం ఎక్కువగా ఉందని, దీంతో అధికార దుర్వినియోగం జరుగుతోందన్నారు. మెటా లాంటి సోషల్ మీడియా కంపెనీలను ఆయన తీవ్రంగా



తప్పుపట్టారు. సోషల్ మీడియాలో ఫ్యాక్ట్ చెకింగ్ జరగడం లేదన్నారు. అబద్ధాలతో నిజాన్ని కప్పిపుచ్చుతున్నారన్నారు.

# ఎన్నికలపై జుకర్‌బర్గ్ కామెంట్..

ఇండియాకు మెటా సంస్థ సారీ చెప్పింది. కోవిడ్ తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వాలు కూలినట్లు ఇటీవల జుకర్‌బర్గ్ వ్యాఖ్యానించారు. ఇండియా కూడా ఆ లిస్టులో ఉన్నట్లు పేర్కొన్నారు. కానీ జుకర్‌బర్గ్ చేసిన వ్యాఖ్యలు నిజం కాదు అని మెటా సంస్థ ఇవాళ తెలిపింది. భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తరపున మెటా సంస్థ క్షమాపణలు చెప్పింది. కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్ చేశారు.

మెటా సంస్థ ఇవాళ సారీ చెప్పింది. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తూక్రల్ తన ఎక్స్ అకౌంట్‌లో జుకర్‌బర్గ్ తరపున క్షమాపణలు చెప్పారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆ సారీ స్టేట్మెంట్‌ను ట్యాగ్ చేశారాయన. కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైందని, కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదన్నారు. ఆ తప్పు పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. మెటా సంస్థకు ఇండియా చాలా కీలకమైన దేశమని పేర్కొన్నారు. మరో వైపు మెటా సంస్థకు సమ్మన్లు జారీ చేయనున్నట్లు ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నిశికాంత్ దూబే తెలిపారు. కోవిడ్ తర్వాత సుమారు 20 దేశాల్లో ఆయా పార్టీలు అధికారాన్ని కోల్పోయాయి. కానీ ఇండియాలో మాత్రం అలా జరగలేదు.

# సౌదీ షాక్.. వర్క్ వీసా కావాలంటే జాబ్ లెటర్ ఉండాల్సిందే



సౌదీ అరేబియాలో పనిచేస్తున్న లేదా ఉపాధి కోసం కొత్తగా అక్కడికి వెళ్లాలనుకునే వాళ్లకు ఆదేశం షాక్ ఇచ్చింది. వర్క్ వీసా జారీకి సంబంధించి నిబంధనల్ని మరింత కఠినతరం చేస్తూ, కొత్త నిబంధనల్ని అమల్లోకి తీసుకొచ్చింది. అలాగే వీదేశీ కార్మికుల రెసిడెన్సీ పర్మిట్ నిబంధనల్ని కూడా సవరించింది. సౌదీ అరేబియాలో పనిచేస్తున్న లేదా ఉపాధి కోసం కొత్తగా అక్కడికి వెళ్లాలను కునే వాళ్లకు ఆదేశం షాక్ ఇచ్చింది. వర్క్ వీసా జారీకి సంబంధించి నిబంధనల్ని మరింత కఠినతరం చేస్తూ, కొత్త నిబం ధనల్ని అమల్లోకి తీసుకొచ్చింది. అలాగే వీదేశీ కార్మికుల రెసిడెన్సీ పర్మిట్ (ఇకామా) నిబం ధనల్ని కూడా సవరించిం ది. వర్క్ వీసా జారీకి ఇకపై 'జాబ్ లెటర్' తప్పనిసరి కానున్నది. మార్పులు జనవరి 14 నుంచి అమల్లోకి వస్తున్నాయని భారత విదేశాంగ శాఖ, ఆ దేశంలోని భారతీయ సంఘాలు వెల్లడించాయి. వర్క్ వీసాపై సౌదీ వెళ్లాల నుకునే భారతీయులు ఇకపై తమ విద్య, వృత్తికి సంబంధించి అర్హతలపై ముందస్తు వెరిఫికేషన్ పూర్తిచేయాల్సి ఉంటుంది. వీసా నిబంధనల్లో చేసిన మార్పుల వల్ల సౌదీ అరేబియాలో ఉన్న సుమారు 24 లక్షల మంది ప్రవాస భారతీయులపై ప్రభావం పడుతుందని భావిస్తున్నారు.

# విద్యార్థులు, కార్మికులకు వీసా



నిబంధనలు సడలింపు హయ్యర్ స్టడీస్ చదువుతున్న విద్యార్థులు, కార్మికులకు కెనడా శుభవార్త చెప్పింది. తమ జీవిత భాగస్వామిని కెనడాకు రప్పించేందుకు అవసరమయ్యే 'ఓపెన్ వర్క్ పర్మిట్స్' (ఓడబ్ల్యూపీ) నిబంధనల్ని కెనడా సడలించింది. నూతన 'ఓడబ్ల్యూపీ' విధానాన్ని 2025 జనవరి 21 నుంచి ఇది అమల్లోకి వస్తున్నట్టు తెలిపింది. హయ్యర్ స్టడీస్ చదువుతున్న విద్యార్థులు, కార్మికులకు కెనడా శుభవార్త చెప్పింది. తమ జీవిత భాగస్వామిని కెనడాకు రప్పించేందుకు అవసరమయ్యే 'ఓపెన్ వర్క్ పర్మిట్స్' (ఓడబ్ల్యూపీ) నిబంధనల్ని కెనడా సడలించింది. నూతన 'ఓడబ్ల్యూపీ' విధానాన్ని 2025 జనవరి 21 నుంచి ఇది అమల్లోకి వస్తున్నట్టు తెలిపింది.ఇప్పటికే ఆ దేశంలో పనిచేస్తున్న విద్యార్థుల, కార్మికుల భాగస్వాములు కూడా కొత్త ఓపెన్ వర్క్ పర్మిట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపింది. కెనడా లేబర్ మార్కెట్‌కు, భారతీయ విద్యార్థులకు లబ్ధి చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. ప్రొఫెషనల్ కోర్సులు, డాక్టోరల్, మాస్టర్స్ ప్రోగామ్స్, 16 నెలలు లేదా అంతకన్నా ఎక్కువ గడువు కలిగిన కోర్సులు చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థుల భాగస్వాములు అర్హులుగా పేర్కొన్నది.

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్: చంద్ర శేఖర్ యం

# సింహ వాహనంపై యోగ నరసింహుని అలంకారంలో శ్రీ మలయప్ప

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 26**





శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన శుక్రవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

**సింహ వాహనం ధైర్యసిద్ధి**

శ్రీవారు మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. ఉదయం నిద్ర లేవగానే దర్శించే వస్తువుల్లో 'సింహదర్శనం' అతి ముఖ్యమయింది. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి విజయస్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు నిరూపించారు. వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, సివిఎస్వో శ్రీ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి అవతారంలో అమ్మవారి దర్శనం...

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్‌సెప్టెంబర్ 26**



దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం అమ్మవారికి శ్రీమహాలక్ష్మి అవతారంలో విశేష పూజలు నిర్వహించారు. సి.బెళగల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.
పంచామృతాభిషేకాలు, హెూమాలు, రథోత్సవం, పల్లకి సేవ, లలిత సహస్రనామ పారాయణం, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. సి. బెళగల్ పాత బస్టాండ్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యులు విశేష పూజలు నిర్వహించారు. పోలకల్ లోని సంత బజార్ ఆవరణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక నృత్యాలు, భక్తి సంగీత కచేరీలు, సంకీర్తనలు, కోలాటం, చెక్కభజన, హరికథలు, నవరాత్రులపై ప్రవచనాలు నిర్వహించారు.

# అతిచిన్న వయసులో ప్రపంచంలో ఎత్తేనా ఎవరెస్ట్ ను, అధిరోహించిన సురేష్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ టి.అంజినయ్య డిమాండ్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి గోనెగండ్ల సెప్టెంబర్ 26 శుక్రవారం**



ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన కర్నూలు జిల్లా, గోనెగండ్ల మండల కేంద్రం లో దళితవాడలో నిరుపేద కుటుంబములో హమాలీ గా పని చేస్తున్న కరెన్న కుమారుడు గుల్లమరుసు.సురేస్ బాబు తాను ఎమ్మెస్సి బయో టెక్నాలజీ చదువుకున్నాడు.తాను పుట్టి పెరిగిన వాతావరణం లో అతను అందరి లాగా కాకుండా తనకంటూ ల్యాండ్ మార్క్ లాగా అందరికి ఆదర్శ ప్రాయంగా ఉండాలని తన చిన్ననాటి నుండే అతని లో మానవ జన్మ ఒక్కసారి మాత్రమే వస్తుంది. ఈ జన్మ కు సార్ధకం ఏదైనా ఉండాలంటే అందరిలా కాకుండా ఎవ్వరు చేయనటువంటి సాహసాన్ని చేయడానికి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తాను మన ఇండియా లో అత్యంత ఎత్తైనా, భయంకరమైన మంచు శిఖరము ను ఎక్కి అతి చిన్న వయసులో చరిత్ర కేక్కిన సంగతి మనకందరికి తెలిసిన విషయమే, కాని తనకి తగినటువంటి అర్హతను బట్టి తాను ఏ కల అయితే కన్నాడో ఆ కళను ఈ ప్రపంచం నివ్వేర పొయ్యేలా ప్రాణాలరాచేత పెట్టుకొని ఎవ్వరు చేయనటువంటి సాహసం చేయడం సాధారణమైన విషయం అయితే కాదు. కనుక తనకు స్పోర్ట్స్ కోట నుంచి తాను చేసినటువంటి ఎవరెస్టు అదిరోహణను యువతకు స్ఫూర్తినిస్తూ మరియు గత పాలకులు, ఇప్పుడున్న పాలకులు అతన్ని అతని కుటుంబంను కచ్చితంగా చేరదీసి అతను అంటున్నా %ౖ%4 పథకంలో భాగంగా కచ్చితంగా అతనికి ఈ కుటుంబానికి తగిన గుర్తింపునిస్తూ అతనికి అతని కుటుంబానికి ఆర్థికపరంగా భరోసా ఇవ్వడానికి మరియు తన జీవితంలో, సమాజంలో ఎదగడానికి తన చుట్టూ పక్కల ఉన్నటువంటి వాతావరణంలో ఆర్థిక సమస్యలు కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో అతను ఆలోచన అతని యొక్క నడవడిక అందరు మాదిరిగా కాకుండా అతను ఒక రోల్ మోడల్గా నిలవాలని తను తీసుకున్న నిర్ణయంలో ఇప్పటివరకు అతను అంటున్న, అతనికి చేదోడువాదోడుగా ఎవరైతే సహాయ సహకారాలు అందించడం జరిగిందో వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మరియు సురేష్ ఇప్పటివరకు దాదాపు 25 శిఖరాలను అధిరోహించినాడు అంటే అది మామూలు విషయం కాదు, కనుక సురేష్ బాబును ప్రభుత్వం గుర్తించి తనకు తగిన గౌరవాన్ని అంటే అతనికి ఈ సమాజం లో ఒక మంచి సర్వీస్ చేయాలనుకుంటున్నాను అని అతని కోరిక,

అందులో అది న్యాయమైన కోరిక,అతను కోరుకున్నటువంటి గ్రూప్ 1 ప్రభుత్వ ఉద్యోగమును ఇవ్వగలరని, గతంలో మన పక్కన ఉన్న తెలుగు రాష్ట్రమైనా తెలంగాణ ప్రభుత్వం పీవీ సింధు కు డీస్పీ స్థాయి ఉద్యోగము

ఇచ్చి,మరియు తగిన కోటి, రెండుకోట్ల వరకు పారితోషికం ఇచ్చిన సంగతి తెలిసిందే, ఆ విధంగా ఈ మన సురేష్ ను ఈ కూటమి ప్రభుత్వము లో ఉన్న ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ కర్నూలు జిల్లా చైర్మన్ టి.అంజినయ్య డిమాండ్ చేయడం జరిగింది.

# సింహ వాహన సేవలో ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ

**తిరుమల ,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 26**




తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజైన శుక్రవారం ఉదయం జరిగిన సింహ వాహన సేవలో నాలుగు ఆధ్యాత్మిక పుస్తకాలను టీటీడీ ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్ ఆవిష్కరించారు. ది క్వింటెస్సెన్స్ ఆఫ్ రిగ్ వేద ఆన్ ఇంట్రడక్షన్ – శ్రీ వాసుదేవరావు వేదాలను వేసభగవానులు ఋగ్వేద యజుర్వేద సామవేద అధర్వణ వేదాలని నాలుగు వేదాలుగా విభజించారు ఈ వేద వాంగ్మయంను గురుకులాల్లో బోధిస్తూ వచ్చారు. తర్వాత కాలంలో ఈ వేద వాంగ్మయం గ్రంథస్తం చేశారు. ఋగ్వేదం మానవాళి యొక్క ప్రాచీనమైన ఆధ్యాత్మిక గ్రంథం. జీవాత్మ పరమాత్మల మధ్య ఉన్న బంధాన్ని తెలియజేస్తుంది. సనాతన భారతీయ సంస్కృతి పురోగతిలో ఋగ్వేదం ఒక ప్రధానమైన మైలురాయిగా నిలిచింది. ఋగ్వేదంలోనిప్రధాన విషయాలను పరిశీలించి ఎంపిక చేసి ఆంగ్లంలో వాటికి విశేషమైన వ్యాఖ్యానాన్ని అందించారు.శ్రీహరి భక్త విజయం – డాక్టర్ నర్సం నరసింహాచార్య కలియుగంలో భగవంతుని చేరుకునే ఏకైక సాధనం భక్తి. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్ముడు భక్తితో పత్రం, పుష్పం, ఫలం, తోయం ఏది ఇచ్చినా స్వీకరిస్తాను అన్నారు. భక్తి లేకుండా సమర్పించిన బంగారమైన పరమాత్ముడు స్వీకరించడు. కలియుగంలో హరినామ స్మరణకు మించిన తరుణోపాయం లేనే లేదు. భగవంతుని చరిత్రను తెలుసుకోవడం, అర్థం చేసుకుని మననం చేసుకోవడం, వారి ఆదర్శాలను అందుకోవడం ద్వారా మానవ జీవనం సఫలం అవుతుంది. శ్రీహరి భక్త విజయం అనే గ్రంథంలో ప్రహ్లాదుడు, అంబరీష్యుడు, కుబేరుడు, ధ్రువుడు, నారదుడు మున్నగు భాగవతోత్తముల కథలతో పాటు వెంకటాచలం మహత్యంలోని కథలను కూడా సులభమైన తెలుగులో అందించారు.ఆనంద నిలయం – డాక్టర్ ఎస్ ఎస్ లీ వెంకటాద్రి కి సమానమైన క్షేత్రం కానీ, శ్రీ వేంకటేశ్వర స్వామికి సమానమైన దైవం కానీ ఇంతకుముందు లేదు. ఇకపై ఉండబోదు అని వివిధ పురాణాలు తెలియజేస్తున్నాయి.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారు వెంకటాద్రిని చేరిన విధానం, వరాహ క్షేత్రంపై నివాసం ఏర్పరచుకొని ఆనంద నిలయ దివ్య విమానాన్ని వైకుంఠం నుండి తెప్పించుకోవడం, పద్మావతి శ్రీనివాసుల కళ్యాణంతో పాటు స్వామి పుష్కరిణి మహత్యం, తిరుమల క్షేత్రంలోని దివ్య తీర్థాలు, తొండమానుని ఇతివృత్తం మొదలైన అనేక విషయాలను కన్నడ భాషలో ఈ గ్రంథం వ్రాశారు. ఈ కార్యక్రమంలో ప్రచురణల విభాగం ప్రత్యేకాధికారి డా. ఆకెళ్ల విభీషణ శర్మ, ఉపసంపాదకులు డా. నరసింహాచార్య, రచయితలు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధురాలు ఈడిగ వసంతమ్మ చనిపోగా అంత్యక్రియ నిర్వహించిన పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 26 శుక్రవారం ఈడిగ వసంతమ్మ వయస్సు 63 సంవత్సరాలు నిన్న అనారోగ్యం తో చనిపోగా నేడు పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా, మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు , డా,కమళె గణేష్ రాష్ట్ర
సలహాదారులు యు ఏంకోబు సామాజిక సేవకుడు పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సింగనేటి నరసన్న ఎమ్మిగనూరు గోనెగండ్ల బైపాస్ బీసీ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారుఈడిగ వసంతమ్మ వయస్సు 63 సంవత్సరాలు భర్త ఈడిగ రాముడు లేట్ తనకు రక్తసంబంధీకులు గానీ బంధువులు గాని ఎవరూ లేరు ఎమ్మిగనూరు ఎద్దుల మార్కెట్ దగ్గర కొన్ని సంవత్సరాల నుంచి బాడుగ ఇంటిలో ఉంటూ ఈ మధ్యకాలంలో హెచ్.పీ.ఎస్ కాలనీ ఎల్ఐసి ఆఫీసు దగ్గరకు నివాసం ఉండటానికి ఇల్లు మారినదిఅక్కడున్నవారు వృద్ధురాలు యొక్క విషయాన్ని ఆశ్రమం నిర్వాహుకులకు తెలపగా సింగనేటి నరసన్న సభ్యులు వెళ్లి చూసి అనారోగ్యంతో ఉన్నందు అంబులెన్స్ ద్వారప్రభుత్వ జనరల్ హాస్పటల్ కు తీసుకెళ్లడం జరిగినది తను చనిపోయిందని డాక్టర్లు తెలిపారు మరణం వాంగ్మూలం డాక్టర్లు టౌన్ పోలీస్ స్టేషన్ అందించగా టౌన్ పోలీస్ స్టేషన్ వారు కేసను ఎఫ్ ఐ ఆర్ చేసి ఆమె గురించి ఎంక్వైరీ చేయగా తన బంధువులు గాని తనకు సంతానం గాని ఎవరు లేరని తెలుసుకున్నారు పోలీసులు పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి
తెలపగా టౌన్ అధ్యక్షులు అబ్రహాము టౌన్ ఉపాధ్యక్షులు షేక్షావలి మహిళలు తదితరులు పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు పూలమాలలు మట్టి వేసి నేడు అంత్యక్రియలు పూర్తి చేశారు

# రాజకీయ విలువలు లేని నేతలు !

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్ధాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్‌ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలొ పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్‌ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్ధాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహాయింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్ధత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బఆర్‌ఎస్‌లో చేరగా దానిని బిఆర్‌ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు.అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. ఏ పార్టీకి కూడా సిద్ధాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్ధత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. చివరకు సుప్రీంకోర్టు బాల్‌ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిని వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్‌కు వీరవవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు. అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్ధాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్ధాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి.

# తెల్లబట్టలపై మరకలు పోతాయ్..



తెల్ల బట్టలు వేసుకోవడానికి ఎంత బావుంటాయో.. వాటిని మెంటెయిన్ చేయడం కూడా అంతే కష్టం. ముఖ్యంగా కాలర్, అండర్ ఆర్మ్స్ మీద మరకలు అలానే ఉండిపోతాయి. ఏం చేస్తే ఈ మరకలు పోతాయో అస్సలు తెలియవు. అందుకే ఇప్పుడు చెప్పే ఈ టిప్స్‌తో సమస్యని దూరం చేసుకోండి. వైట్ క్లాత్స్‌పై ఏ చిన్న మరక పడినా అది వదలడం చాలా కష్టం. అందుకే వాటిని సెపరేట్‌గా ఉతకండి. ఇతర బట్టలతో కలిపి ఉతకొద్దు. ఎందుకంటే, వాటి రంగులు తెల్ల బట్టలకి అంటుకుని మొండి మరకల్లా మారతాయి. వీటిని కెమికల్స్‌తో నిండిన సబ్బు, డిటర్జెంట్ లిక్విడ్స్‌తో రుద్దితే ఉన్న తెల్లదనం తగ్గిపోతుంది.

తెల్లని బట్టల్ని ఎక్కువసేపు ఎండలో ఆరబెట్టొద్దు. కొద్దిసేపు ఆరబెడితే చాలు. ఎక్కువగా వేడి ఉన్న ప్రాంతంలో ఆరేస్తే కలర్ చేంజ్ అవుతాయి. కాబట్టి, అలా చేయకండి.

చాలా మంది బట్టలకి బ్లీచ్ వాడుతుంటారు. వీటిని వాడాలనుకుంటే కాటన్ వాటికి వాడండి. అన్ని బట్టలకు వద్దు. వీటిని వాడడం వల్ల బట్టలు పాడయ్యే అవకాశం ఉంది. చాలా మంది బట్టలు తెల్లగా మారాలని ఎక్కువగా సబ్బు వాడతారు. దీని వల్ల తెల్ల బట్టలపై మురికి పోతుంది. కానీ, తెలుపుదనం తగ్గుతుంది. కాబట్టి, కొద్దిగా మాత్రమే సబ్బుని వాడండి. నీలిరంగు.. ఆప్టికల్ బ్రైటెనర్స్‌ని పిలిచే నీలిరంగుని వాడతారు. వీటిని వాడితే బట్టలు తెల్లగా మారతాయి. ఈ బ్లూయింగ్ ఏజెంట్‌ని వాషింగ్ మెషిన్‌లో డిటర్జెంట్ డిస్పెన్సర్‌కి జోడించవచ్చు. నిమ్మరసం.. నిమ్మరసం కూడా తెల్ల బట్టలపై మరకల్ని ఈజీగా దూరం చేస్తుంది. ఇందులోని బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. ఇది తెల్లని బట్టలపై మురికిని దూరం చేస్తుంది. ఇందుకోసం ముందు రోజు నిమ్మకాయ రసాన్ని మరకలపై రాసి వేడి నీటిలో నానబెట్టండి. హైడ్రోజన్ పెరాక్సైడ్.. అదే విధంగా, డిటర్జెంట్‌కి హైడ్రోజన్ పెరాక్సైడ్‌ని కలపండి. తెల్లని బట్టల కాలర్లు, అండర్ ఆర్మ్స్ ప్రాంతాల్లోని మురికిని దూరం చేసేందుకు వాడొచ్చు. ఇలా చేయడం వల్ల చాలా వరకూ మరకలు దూరమవుతాయి.





# ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే....





సమ్మర్‌లో కూరగాయలు, పండ్లు త్వరగా వాడిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే వీటిని ఎలా స్టోర్ చేసుకోవాలో తెలుసుకోండి. సాధారణంగా చాలా మంది ఫ్రిజ్‌లో పండ్లు, కూరగాయలు పెడుతుంటారు. ఎందుకంటే ఫ్రిజ్‌లో వీటిని పెడితే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కానీ, కొన్నిసార్లు పండ్లు, కూరగాయల్ని ఫ్రిజ్‌లో పెట్టినా పాడవుతుంటాయి. దీనికి కారణాలు ఏంటి. ఎందుకిలా త్వరగా పాడవుతాయి. మరి వీటిని ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే ఏం చేయాలో తెలుసుకోండి.

అన్నింటిని ఒకేదగ్గర వద్దు.. కూరగాయలు, పండ్లలో చాలా ఎంజైమ్స్ ఉంటాయి. వీటిని అన్నింటిని ఒకేదగ్గర పెడుతుంటారు చాలా మంది. దీంతో కొన్ని కూరగా యలు, పండ్లు ఇథలీన్‌ని ఉత్పత్తి చేస్తాయి. దాంతో అవి త్వరగా కుళ్ళిపోతాయి. అటువంటి కూరగాయలు, పండ్లని ఎలా స్టోర్ చేయాలో తెలుసుకోండి. క్యాబేజీ.. క్యాబేజీ కూడా తాజాగా ఉండాలంటే స్వచ్ఛమైన గాలి అవసరం. అందుకే, యాపిల్స్, పుచ్చకాయలు, కివీస్ వంటి పండ్లతో వీటిని కలిపి పెట్టొద్దు. ఇవన్నీ కూడా ఇథలీన్‌ని రిలీజ్ చేసే పండ్లు. కాబట్టి, వీటికి దూరంగా ఉంచి స్టోర్ చేయడం అవసరం.

సోరకాయతో వద్దు.. సోరకాయ, పొట్లకాయ వంటి కూరగాయల్ని యాపిల్, ద్రాక్ష, అంజీర్ వంటి పండ్లతో కలిపి ఒకే దగ్గర స్టోర్ చేయొద్దు. ఎందుకంటే ఇవి కూడా ఇథలీన్‌ని రిలీజ్ చేస్తాయి. దీంతో త్వరగా పాడవుతాయి.బ్రకోలీతో ఫ్రూట్స్ వద్దు.. బ్రకోలీతో ఫ్రూట్స్ వద్దు.. బ్రకోలీకి ఇథలీన్ పడదు. కాబట్టి.. మీరు దీనిని ఆపిల్, అత్తి, ద్రాక్ష పండ్ల వంటి ఇథలీన్ ఉత్పత్తి చేసే పండ్లతో బ్రకోలీని పెడితే అది త్వరగా పాడవుతుంది. అందుకే వాటిని ఈ పండ్లతో కలిపి పెట్టొద్దు.. ఆకుకూరలతో ఇవి వద్దు.. ఆకు కూరలు తాజాగా ఉండాలంటే వాటిని సెపరేట్‌గా ప్యాక్ చేసి పెట్టాలి. వీటికి దగ్గర్లో పుచ్చకాయ, ద్రాక్ష, యాపిల్స్ వంటి ఇథలీన్ రిలీజ్ చేసే పండ్లతో కలిపి పెట్టొద్దు. దీని వల్ల ఆకుకూరలు త్వరగా పాడవుతాయి. అందుకే వీటికి సెపరేట్‌గా పెట్టండి.




# గులాబీ మొక్కకి పూలు ఎక్కువ పూయాలంటే...

వర్షాలు మొదలయ్యాయి. ఈ సమయంలో చాలా మంది మొక్కలు పెడుతుంటారు. పూ మొక్కలు అంటే చాలా మందికి ఇష్టం. ఇందులో గులాబీలు ప్రత్యేకం. మరి ఆ చెట్లకి పువ్వులు ఎక్కువగా పూయాలంటే ఏం చేయాలి.

గులాబీ మొక్కకి పూలు ఎక్కువ పూయాలంటే ఇలా చేయండి.. కొంతమంది మొక్కలు పెంచుతారు. అలాంటప్పుడు కొన్ని పొరపాట్లు కూడా ఉంటాయి.

అలానే గులాబీ మొక్కలు పెంచేటప్పుడు కూడా కొన్ని తప్పులు చేస్తుంటారు. మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే మనం కొన్ని విషయాలు పాటించాలి. అప్పుడే అవి ఎక్కువ పూలు పూస్తాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం. కొనేటప్పుడు.. మీరు గులాబీ మొక్కను కొనేటప్పుడు ఆల్రెడీ పూలు ఉంటే వాటిని తీసి వేయండి. అప్పుడే కొమ్మలు మాత్రమే పెరుగుతాయి. గులాబీ మొగ్గలు వస్తాయి. కాబట్టి, కొనేటప్పుడు ఏమైనా పూలు వుంటే తీసేయండి. ఎక్కడ నాటాలి.. గులాబీ మొక్కల్లో చాలా రకాలు ఉన్నాయి. కాబట్టి, మనం ఏది కొంటున్నామో కూడా తెలుసుకోవాలి. గులాబీలను వెలుతురు ఉన్న ప్రదేశంలో పెట్టాలి. రెగ్యులర్‌గా ప్లేసెస్ మార్చొద్దు. తర్వాత దీనికి మంచి కంపోస్ట్ రిచ్ మట్టిని వాడాలి. కనీసం





రెండు అడుగుల లోతులో గులాబీలను నాటండి. మీరు కంపోస్ట్, మట్టిని కలిపి వాడొచ్చు.

నీరు పోయడం.. గులాబీలకు నీరు పోయడం కూడా చాలా ముఖ్యం. పొడి వాతావరణంలో నీరు సరిగ్గా పట్టాలి. నీరు పోసేటప్పుడు ఆకులపై నీరు పడకుండా చూడాలి.

వేప మిశ్రమం.. గులాబీ మొక్కలు ఆరోగ్యంగా ఉండాలంటే మట్టితో పాటు వేప పొడి కలిపి గులాబీ మొక్కలు నాటాలి. ఇది ఎక్కువగా ఎరువుల దుకాణాల్లో దొరుకుతుంది ఇలా నాటితే పురుగులు పట్టకుండా మొక్కలు ఆరోగ్యంగా ఉంటాయి. రాలుతున్న పూలు.. ఎప్పటికప్పుడు రాలే పూలను తీసేయాలి. దీని వల్ల కొత్త పూలు వస్తాయి. గులాబీలు వసంతకాలం నుండి చివరి శరదృతువు వరకు వికసిస్తాయి. వాటిని చూసినప్పుడల్లా రాలుతున్న పూలని తీసేయాలి.

పురుగు మందులు.. అదే విధంగా, గులాబీ మొక్కలకి బయట దొరికే పురుగు మందులు బదలు ఇంట్లోనే కొన్ని సహజ క్రిమి సంహారకాలు తయారు చేయొచ్చు. అందుకోసం వేపాకులు తీసుకుని అందులో వెల్లుల్లి తొక్క వేసి మొత్తగా మిక్సీ పట్టి ఈ మిశ్రమాన్ని ఫిల్టర్ చేసి స్ప్రే బాటిల్‌లో వేయాలి. దీనిని స్ప్రే చేస్తుంటే చీడపీడలు, కీటకాలు, చీమలు వదులుతాయి.





# పిల్లల గది ఇలా డిజైన్ చేస్తే..



పిల్లల రూమ్ డిజైన్ చేయడం.. తల్లిదండ్రులకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. పిల్లలకు నచ్చేలా, వారి ఇష్టాలకు అనుగుణంగా రూమ్ డిజైన్ చెయ్యాలనుకుంటారు. పిల్లల రూమ్ ఎలా డిజైన్ చేయాలో ఈ స్టోరీలో చూద్దాం. తల్లిదండ్రులకు ఎప్పుడూ ఎగ్జైటింగ్‌గానే ఉంటుంది. పిల్లల గది డిజైన్ చేయడం అంత ఈజీ కాదు. పిల్లలకు ఏమి ఇష్టం, ఆసక్తి, వారి ఆలోచనలను దృష్టిలో ఉంచుకుని వారి గదిని అలంకరించాలి. చిన్నారుల్లో సృజనాత్మక శక్తిని మేల్కొలిపేలా, ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగించేలా వాళ్ల గది డిజైనింగ్ ఉండాలి. పిల్లలకు అదే ప్రపంచం.. ఆ గదిలోనే ఆడతారు, చదువుకుంటారు, నిద్రపోతుంటారు. పిల్లల రూమ్ డిజైన్ చేసేప్పుడు.. గుర్తుపెట్టుకోవలసిన ముఖ్యమైన విషయాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

పిల్లలు ఎక్కువగా ముదుర రంగులను ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. వారి రూమ్‌లో ఒకే గోడకు ముదురు రంగులు వేయించండి. మానసిక శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం చిన్న పిల్లలు ఎరుపు, నీలం, పసుపు రంగులను ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. ఇవి కాకుండా ఆకుపచ్చ, పర్పుల్ కూడా వారికి నచ్చుతాయి. మొత్తం అంతా ఒకే రంగు కాకుండా గదిలో వేర్వేరు చోట్ల వేర్వేరు రంగులను వేయించండి. ఒక గోడ మీద కార్టూన్‌లు, బొమ్మలు, వాళ్ల ఫేవరెట్ కార్టూన్, కథల్లోని పాత్రలను గోడ మీద వేయించవచ్చు.

కార్టూన్లు, బొమ్మలతో వాల్‌పేపర్లు వస్తున్నాయి. వాటిని గోడమీద అంటించొచ్చు. ప్రయాణాలంటే ఇష్టపడుతున్నా, వారిలో అటువంటి ఆలోచనలు తేవాలన్నా ప్రపంచ పటం వాల్‌పేపర్‌గా ఉంటే బావుంటుంది. స్టార్స్, ట్రైయాగిల్స్, సర్కిల్ లాంటి పిల్లలకు స్పెషల్‌గా ఉంటాయి.



చిన్నారుల కోసం ఫర్నీచర్, మంచం లాంటివి కొనేప్పుడు ఆకారాల్లో, రంగుల్లో ఆకర్షణీయంగా, భిన్నంగా ఉండేట్లు చూడాలి. బెడ్ అందంతో పాటు పిల్లల భద్రత, సౌకర్యాలకు కూడా ప్రాధాన్యమివ్వాలి. పిల్లల పరుపు మరీ గట్టిగా ఉండకుండా చూసుకోవాలి. కొద్దిగా మెత్తగా ఉంటే పిల్లలు ఇష్టపడతారు. ఎక్కువ మంది పిల్లలు ఉన్నట్లయితే ప్లేస్ అడ్జెస్ట్‌మెంట్ చాలా ముఖ్యం. ఈ పరిస్థితి ఉంటే.. బంక్ బెడ్‌లు, ట్రండల్ పుల్ అవుట్ బెడ్‌లు ఎక్కువ స్థలాన్ని ఆక్రమించవు. కొన్ని ఫర్నిచర్ ఐటెమ్‌లలో, డ్రాయర్‌లను బంక్ బెడ్ మెట్లలోకి నిర్మించవచ్చు స్టడీ ఎసెన్షియల్‌లను స్టోర్ చేయడానికి వీటిని ఉపయోగించవచ్చు. పిల్లలు చదువుకోవడానికి ఓ మూల టేబులు, చైర్ ఎరేంజ్ చెయ్యాలి. మంచంలోనే చాక్‌బోర్డులను ఏర్పాటు చేసుకోవడం ఇప్పటి పిల్లల గదుల ప్రత్యేకత. పిల్లలు యాక్టివ్‌గా ఉంటారు. వాళ్ల గదిలోనే అటూ ఇటూ తిరుగుతూ ఆడుతూ ఉంటారు. వాళ్ల సేఫ్టీని దృష్టిలో ఉంచుకుని రూమ్ డిజైన్ చేయడం మంచిది. ఫర్నిచర్ స్ట్రాంగ్‌గా, క్వాలిటీగా ఉండేలా చూసుకోవాలి. ఫర్నిచర్ అంచులు గుండ్రంగా ఉండాలి. రాత్రిళ్లు నిద్రపోయే ముందు లైట్స్ ఆఫ్ చేస్తే పిల్లలు కొత్తలో భయపడతారు. చీకట్లో కూడా మెరిసేలా సీలింగ్‌కు మెటాలిక్ రంగులు వేస్తే చీకట్లోనూ భయం లేకుండా నిద్రపోతారు. పిల్లల గదిలో కంటికి శ్రమ కలిగించని ఫ్లోరోసెంట్ బల్బులను వాడాలి.

# ఏసి కచ్చితంగా రిపేర్ చేయించాలి..


ఎండాకాలంలో చాలా మంది ఏసీలు వాడుతుంటారు. వీటిని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా మెంటెయిన్ చేయాలి. లేకపోతే దీనిని ఆస్వాదించలేం. కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చినప్పుడు వాటిని గుర్తించి రిపేర్ చేస్తే మంచి కూలింగ్ ఫీల్‌ని పొందగలం. అవేంటో ఇప్పుడు చూద్దాం. వేడి గాలి వచ్చినప్పుడు.. చాలా మంది ఏసీలను ఆస్వాదించాలనుకుంటారు వీటిని కొన్న కొత్తలో చల్లగా ఊటీలోనో, కొడైకెనాల్‌లోనో ఉన్నట్లుగా అనిపిస్తుంది. కానీ, రోజులు గడిచేకొద్దీ ఏసీ నుంచి వేడి గాలి వస్తుంటుంది. అలాంటప్పుడు ఏం చేయాలంటే.. ఏసి టెంపరేచర్‌ని రూమ్ టెంపరేచర్ కంటే తక్కువగా సెట్ చేయండి. అయినా వేడి గాలి వస్తుంటే ఓ సారి రిపేర్ చేయించడం మంచిది. గాలి రాకపోతే.. అదే విధంగా కొన్నిసార్లు సరిగ్గా గాలి రాదు. వెంటిలేషన్ లేకపోతే ఇలా జరుగుతుంది. మీ ఏసీ కెపాసిటీ సరిగ్గా లేకపోతేనే ఇలా అవుతుంది. కాబట్టి, ఓ సారి సర్వీసింగ్ చేయించడం మంచిది. దీని వల్ల ఏసి సరిగ్గా పనిచేస్తుంది. దీంతో పాటు కొంతమంది ఏసీలు ఆన్ చేసినప్పుడు ఎక్కువగా సౌండ్ వస్తుంటుంది. అలా రాకుండా ఉండాలంటే కచ్చితంగా ఓ సారి ఏసీ రిపేర్ చేయించాల్సిందే.. ఎక్కువగా చలిగా అనిపించినప్పుడు.. సాధారణంగా రూమ్ టెంపరేచర్ చల్లగా ఉంచేందుకే ఏసీలను వాడుతుంటారు. వీటికి అనుగుణంగానే ఏసీలు వాడినప్పుడు రూమ్ టెంపరేచర్ చల్లగా అయితే, ఆపరేటింగ్ సిస్టమ్ దానంతట అదే ఆఫ్ అవుతుంది. అలా జరగకుండా రూమ్‌లో ఇంకా చల్లదనం పెరుగుతుంటే కచ్చితంగా దీనిని రిపేర్ చేయించడం మంచిది. నీరు కారడం.. ఇది కూడా ఓ ముఖ్య కారణం. ఏసీ నుంచి నీరు కారడం కరెక్ట్ కాదు. ఇది ఏసి కండిషనింగ్ యూనిట్ ప్రాబ్లమ్, కాబట్టి, ఇలా జరిగినప్పుడు కూడా వెంటనే ఏసిని రిపేర్ చేయించడం బెస్ట్. దుర్వాసన వస్తుంటే.. ఏసీ వాడినప్పుడు వాసన కొద్దిగా తేడా వస్తుందా.. అయితే దీనికి కారణం సిస్టమ్ సరిగ్గా పనిచేయకపోవడం. కాబట్టి, ఈ టైమ్‌లో కూడా వెంటనే రిపేర్ చేయించాలి. రూమ్ మొత్తం ఒకే టెంపరేచర్.. అదే విధంగా ఏసీ ఆన్ చేసినప్పుడు రూమ్ మొత్తం ఒకే టెంపరేచర్ ఉండాలి. అంతేకానీ, ఒక్కో చోట ఒక్కో టెంపరేచర్ ఉంటే ఆపరేటింగ్ సిస్టమ్‌లో ప్రాబ్లమ్ ఉన్నట్లే. కాబట్టి, ఆ సమయం లో కచ్చితంగా ఏసి రిపేర్ చేయించాల్సిందే. కరెంట్ బిల్ ఎక్కువగా రావడం.. అదే విధంగా, ఏసి వాడినప్పుడు సాధార ణంగా కరెంట్ బిల్ ఎక్కువగా వస్తుంటుంది. ఇది సాధారణమే కానీ, మొదట్లో వాడినప్పుడు తక్కువగా వచ్చి రానురాను ఎక్కువగా వస్తే.. కచ్చితంగా రిపేర్ చేయించాల్సిందే.



# మిక్సీలో అల్లం రుబ్బుతున్నారా..







అల్లం, మసాలాలు, కొబ్బరి తురుము, ఇడ్లీ, దోశ పిండి ఇలా ఏవైనా సరే ప్రిపేర్ చేయడానికి మిక్సీని ఎక్కువగా వాడతారు. అన్ని అవసరాలకి అనుగుణంగా మిక్సీలను వాడుతుంటారు. అందులో కూరగాయలు కట్ చేయడం, చపాతీ పిండిని కలిపేందుకు కూడా డిజైన్ చేస్తున్నారు. దీంతో చాలా మంది వీటిని వాడుతూ ఆ విధంగానే తమ పనని ఈజీ చేసుకుంటున్నారు. కానీ, ఇలా చేసేటప్పుడు కొన్నింటిని గమనించాలని చెబుతున్నారు నిపుణులు.

చపాతీ పిండి.. చాలా మంది పిండిని కలిపేందుకు కూడా మిక్సీలను వాడుతుంటారు. దీనికోసం ప్రత్యేకంగా అట్టా నీడర్ ఉంటుంది. అందుకోసం వేసి పిండిని మెత్తగా కలుపుతారు. కానీ, పిండి త్వరగానే కలిసిపోతుంది. కానీ, చేతితో కలిపినట్లుగా ఉండదు. దీనివల్ల చపాతీలు కూడా బాగా రావు. కాబట్టి, చేతితో కలపడం మంచిది.

వేడి వేడి ఫుడ్స్.. వేడి వేడి ఫుడ్స్.. అదే విధంగా కొన్నింటిని ఫ్రై చేసి అవి వేడిగా ఉండగానే మిక్సీలో వేస్తారు చాలా మంది. అలా ఎప్పుడు చేయకూడదు. దీని వల్ల జార్ త్వరగా పాడవుతుంది. అంతేనా, విరిగిపోతుంది కూడా. అలా కాకుండా వాటిని కాస్త గోరువెచ్చగా అయ్యేవరకూ ఉండి ఆ తర్వాత వాటిని మిక్సీ పట్టాలి. అల్లం వెల్లుల్లి.. అల్లం వెల్లుల్లిని చాలా మంది మిక్సీ జార్‌లోనే వేస్తారు. ఇది అందరూ చేసేదేగా ఎందుకు వద్దు అనుకుంటున్నారా.. వీటిని ఎక్కువ పరిమాణంలో చేస్తే త్వరగా అయ్యేందుకు మిక్సీ వాడొచ్చు. అదే తక్కువగా చేస్తే వాటిని చిన్న జార్‌లో వేసే బదులు చిన్న రోలులో వేయాలి. ఎందుకంటే, తక్కువగా వేస్తే అది ఆ బ్లేడ్స్‌లోనే చాలా వరకూ ఇరుక్కుంటుంది. త్వరగా బయటికి రాదు వాసన కూడా వస్తుంది. కాబట్టి, అలాంటి మసాలాలని చేత్తో నూరుకుంటేనే మంచిది. ఫ్రోజెన్.. చాలా మంది ఫ్రోజెన్ ఫుడ్స్ వాడుతుంటారరు. వీటిని అప్పుడే ఫ్రిజ్ నుంచి తీసి మిక్సీలో వేస్తే అది మెత్తగా అవ్వడానికి చాలా టైమ్ తీసుకుంటుంది. దీని వల్ల బ్లేడ్స్ త్వరగా అరిగిపోతాయి. అందుకే అలా చేయొద్దు కూరగాయలు... చాలా మంది కూరగాయల్ని కూడా చాపర్‌లో వేస్తుంటారు. కానీ, అలా వేయకపోవడమే మంచిది. ఇవన్నీ ఒకే పరిమాణంలో ఉండాలని అనుకుంటారు కానీ, అందులో ఏమైనా చిన్న చిన్న బ్యాక్టీరియా, పురుగులు వంటివాటిని గమనించలేం. అదే విధంగా, అన్నింటిని చాపర్‌లోనే వేయకూడదని గుర్తుపెట్టుకోండి.

# రాష్ట్రంలో కొత్తగా మరో 4 ఐటీఐలు..

**తెలంగాణ:** ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి ఉచితంగా నాణ్యమైన, మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తోన్న ప్రభుత్వం ఆ దిశగా మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్రంలో మరో నాలుగు కొత్త ఐటీఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు) కాలేజీలను ఏర్పాటు చేయబోతుంది. రాష్ట్రంలోని నాలుగు వేర్వేరు నియోజకవర్గాల్లో ఈ 4 కొత్త ఐటీఐలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రెడీ అయ్యింది. దీనిలో భాగంగా అచ్చంపేటలోని కొండారెడ్డి, శామీర్‌పేట శివారులోని జినోమ్ వ్యాలీ, ఖమ్మం జిల్లా మధిరలతో పాటుగా మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గాల్లో ఈ ఐటీఐలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

నాలుగు ఐటీఐ కాలేజీల ఏర్పాటుకు సంబంధించి అధికారులు ఇప్పటికే ప్రతిపాదనలు రెడీ చేసి ప్రభుత్వానికి అందించారు. రానున్న మంత్రివర్గ సమావేశంలో వీటికి ఆమోదం లభించే అవకాశం ఉందంటున్నారు. కొన్ని రోజుల క్రితమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జినోమ్ వ్యాలీలో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసినందుకు.. ఇక్కడ టెక్నికల్ ఉద్యోగాలకు అవకాశాలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. అందుకే ఈ ప్రాంతంలో త్వరలోనే ఒక ఐటీఐ కాలేజీ ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. దాని ప్రకారమే



అధికారులు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు రెడీ చేశారు. జినోమ్ వ్యాలీతో పాటు మరో మూడు ప్రాంతాల్లో కూడా ఐటీఐ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

కొండావ్రార్, జీనోమ్ వ్యాలీ, మధిర, చెన్నూరు ప్రాంతాల్లో ఐటీఐలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్నాయని.. కనుక వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచే ఇక్కడ ఐటీఐలు ప్రారంభిచేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలలో 98 శాతం అడ్మిషన్లు పూర్తి అయ్యాయి. దీంతో రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఐటీఐల అవసరం ఉంది అనే దానిపై సర్కార్.. ప్రజాప్రతినిధుల నుంచి ప్రతిపాదనలు స్వీకరించింది. వీటికి తగ్గట్టుగా రాష్ట్రంలో మరో నాలుగు ఐటీఐ కాలేజీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయనుం ది. ఒక్కో పాఠశాలకు రూ. 200 కోట్ల చొప్పున కేటాయిస్తుంది. ప్రస్తుతం మొత్తం 78 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటితో పాటుగా రేవంత్ సర్కార్ తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభించనుంది. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నాగర్ కర్నూలు, రంగా రెడ్డి జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేయనుంది. వీటిలో టిఫిన్, మధ్యాహ్నం భోజనం, ట్రాన్స్‌పోర్ట్ అన్నీ ఉచితంగా అందించనున్నారు. ఒక్కో పాఠశాల కోసం ప్రభుత్వం 12 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. త్వరలోనే వీటిని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించేందుకు సిద్ధం అవుతోంది.

## ఆహారంలో పురుగు మందులను గుర్తించవచ్చు

**తెలంగాణ:** నేటి కాలంలో మనం తినే ఆహారం, పీల్చే గాలి, తాగే నీరు ఇలా ప్రతిదీ కలుషితం అవుతూనే ఉన్నాయి. మరీ ముఖ్యంగా మనం తినే ఆహారం ఎంత విషతుల్యంగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పంట దిగుబడిని పెంచడం మొదలు.. త్వరగా కాపు, పక్వానికి తీసుకురావడం కోసం పలు రకాల రసాయనాలను వాడుతున్నాము. ఫలితంగా మనం తినే ఆహారంలో పురుగు మందు అవశేషాలు విపరీతంగా పెరుగుతున్నాయి. అయితే సాధారణంగా పరీక్షించడం ద్వారా మనం ఈ పురుగు మందులను గుర్తించలేము. దీంతో మనకు తెలియకుండానే విష రసాయనాలను తింటున్నాము. అయితే ఈ సమస్యకు పరిష్కారం కనిపెట్టారు. ఆహారంలో పురుగు మందులను గుర్తించే పరికరాన్ని అభివృద్ధి చేశారు.

హైదరాబాద్‌కు చెందిన బిట్స్ (బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) పిలానీ ఈ పరికారాన్ని అభివృద్ధి చేసింది. దీని ద్వారా ఆహారంలో పురుగు మందులను సులభంగా.. ఇంట్లోనే గుర్తించవచ్చు. దీనివల్ల మనం తినే ఆహారం సురక్షితమో కాదో తెలుసుకోవచ్చు. బిట్స్ పిలానీ వారు నార్వేలోని ది ఆర్కిటిక్ యూనివర్సిటీతో కలిసి దీన్ని అభివృద్ధి చేశారు. ఈ పరికరం పండ్లు, కూరగాయలపై ఉండే పురుగు మందుల అవశేషాలను వెంటనే గుర్తిస్తుంది. కెమిలుమినిసెన్స్ అనే ప్రక్రియ ద్వారా ఇది పనిచేస్తుంది. కెమిలుమినిసెన్స్ అంటే ఒక రసాయన చర్య ద్వారా కాంతిని ఉత్పత్తి చేయడం. దీని గురించి మైక్రోకెమికల్ జర్నల్‌లో ప్రచురితమైంది.

బిట్స్ పిలానీకి చెందిన సీనియర్ రీసెర్చ్ అసోసియేట్ పవర్ సాయి కుమార్ దీని గురించి మాట్లాడుతూ.. మేం అభివృద్ధి చేసిన ఈ పరికరం చాలా చిన్నగా.. చేతిలో ఇమిడిపోతుంది. ఇది కెమిలుమినిమీటర్‌గా పనిచేస్తుంది. పండు, కూరగాయలు కడిగిన నీటిని దీనిలో వేస్తే చాలు. ఆ నీరు రసాయనంతో చర్య జరిపి కాంతిని విడుదల చేస్తుంది. ఆ కాంతి పురుగు మందులు ఉన్నాయో లేవో సూచిస్తుంది. ఇది పోర్టబుల్ పరికరం కనుక దీన్ని ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చు. మార్కెట్‌కు వెళ్లి పళ్లు, కూరగాయలు కొనాలనుకుంటే.. ఈ పరికరాన్ని వెంట తీసుకు వెళ్లి చెక్ చేసి.. ఆ తర్వాత వాటిని కొనుగోలు చేయవచ్చు అని తెలిపారు. ఈ పరికరం ధర రూ. 5000 నుంచి రూ. 10,000 వరకు ఉంటుందన్నారు. ఈ పరికరంలో వెలువడే కాంతి తీవ్రతను బట్టి పురుగుల మందుల మోతాదును కొలవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. సాధారణంగా పురుగుల మందులను గుర్తించే పద్ధతులు చాలా కష్టంగా.. ఎక్కువ సమయం తీసుకునేవిగా.. ఖరీదైనవిగా ఉంటాయయి. అలానే వాటిని గుర్తించడానికి ప్రత్యేక ప్రయోగశాల, శిక్షణ పొందిన సాంకేతిక నిపుణులు అవసరం. అయితే కొత్తగా అభివృద్ధి చేసిన ఈ పరికరం ఆ సమస్యలను పరిష్కరిస్తుందని పరిశోధకులు తెలిపారు. దీన్ని ఉపయోగించడం చాలా సులభమే కాక..రిమోట్ ప్రాంతాలకు కూడా దీనిని తీసుకువెళ్లి పరీక్షలు చేయవచ్చని తెలిపారు.

ఈ పరికరం ఒక టెస్ట్ స్ట్రిప్(మైక్రోఫ్లూయిడిక్ పేపర్-బేస్డ్ అనలిటికల్ డివైస్)ను ఉపయోగిస్తుంది. ఇది ఒక ఫిల్టర్ పేపర్‌లాంటిది అన్న మాట. దీనిపై ఒక రసాయనం ఉంటుంది. ఈ పోర్టబుల్ సిస్టమ్‌లో ఒక హై-రిజల్యూషన్ కెమెరా, ఇంటిగ్రేటెడ్ మైక్రోకంట్రోలర్ ఉంటాయి. ఇవి ఫలితాన్ని విశ్లేషించి, ఎంత మోతాదులో పురుగుల మందు ఉందో తెలుపుతాయి. అలానే ఈ పరికరాన్ని ఉపయోగించి నూనెలు, చిరుధాన్యాలతో సహా అనేక పదార్థాలను పరీక్షించవచ్చు అని తెలిపారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు బంపరాఫర్.. ఫ్రీగా రూ.25 వేలు ..

**తెలంగాణ:** ఆర్టీసీ ప్రయాణికులకు ఇది నిజంగా బంపరాఫరే. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారు రూ. 25 వేలు పొందేందుకు అవకాశం కల్పిస్తున్నారు అధికారులు. అయితే ఈ ఛాన్స్ రాష్ట్రంలోని ఆర్టీసీ ప్రయాణికులందరికీ వర్తించదు. కేవలం ఒక్క జిల్లా వాసులకు మాత్రమే ఈ బంపరాఫర్. ఇంతకు మరి ఈ ఆఫర్ ఏంటి.. ఏ జిల్లా వాసులకు వర్తిస్తుంది అంటే కరీంనగర్ ఆర్టీసీ ప్రయాణికుల కోసం ఆర్టీసీ యాజమాన్యం ఈ బంపరాఫర్ ప్రకటించింది. ఈ నెల అనగా సెప్టెంబర్ 27 నుంచి వచ్చే నెల అంటే అక్టోబర్ 6 వరకు.. అన్ని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి ఇది వర్తించనుంది. ఇంతకు రూ.25 వేలు ఎలా ఉచితంగా పొందుతారంటే.. ఆర్టీసీ యాజమాన్యం నిర్వహించే లక్కీ డ్రాలో గెలవడం ద్వారా.



కరీంనగర్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని అన్ని రకాల బస్సులు అనగా.. సెమీ డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, డీలక్స్, లహరి, రాజధాని బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల కోసం లక్కీ డ్రా నిర్వహించబోతున్నట్లు ఆర్ఎం తెలిపారు. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 6వరకు జిల్లా నుంచి.. పైన చెప్పిన అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేవారికి ఈ లక్కీ డ్రా స్కీమ్ వర్తిస్తుందని ఆర్ఎం తెలిపారు.

> సెమీ డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, డీలక్స్, లహరి, రాజధాని బస్సుల్లో ప్రయాణి ంచే ప్రయాణికుల కోసం లక్కీ డ్రా నిర్వహించబోతున్నట్లు ఆర్ఎం తెలిపారు.

ఈ ప్రైజ్ మనీ పొందాలంటే.. ప్రయాణికులు వారి గమ్యస్థానం అనగా వారు దిగాల్సిన స్టాప్ వచ్చాక.. వారు తీసుకున్న టికెట్ మీద సదరు ప్రయాణికుడి పేరు, అడ్రెస్, ఫోన్ నంబర్ రాసి.. దాన్నిఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్రధాన బస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్సుల్లో వేయాలని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. అక్టోబర్ ఆరు వరకు ప్రయాణికులు ఈ లక్కీ డ్రా స్కీమ్‌లో పాల్గొనవచ్చు.

ఆ తర్వాత రెండు రోజులకు అనగా అక్టోబర్ 8న డ్రా తీస్తారు. ఇక దీనిలో మొదటి బహుమతి గెలిచిన వారికి రూ.25 వేలు ఇస్తారు. అలానే సెకండ్ ప్రైజ్ పొందిన వారికి 15 వేల రూపాయలు.. థర్డ్ ప్రైజ్ వారికి 10 వేల రూపాయల చెక్కు ఇవ్వనున్నట్లు ఆర్టీసీ సిబ్బంది వివరించారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. దసరా పండుగ నేపథ్యంలో ఆర్టీసీలో ప్రయాణించే వారి సంఖ్య భారీగానే ఉంటుంది. ప్రయాణికుల సంఖ్యను మరింత పెంచుకునేందుకు ఆర్టీసీ ఈ లక్కీ డ్రా స్కీమ్‌ను ప్రవేశపె ట్టింది. ఇదిలా ఉంటే తాజాగా ఆర్టీసీ మహిళలకు కల్పిస్తోన్న ఉచిత ప్రయాణంపై కీలక అలర్ట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ పథకం రూల్స్ ప్రకారం మహిళా ప్రయాణికులు తెలంగాణ అడ్రెస్ ఉన్న ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడీ వంటి గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపిస్తే.. వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తిస్తుంది. అయితే కొందరు కండక్టర్లు కేవలం ఆధార్ కార్డు మాత్రమే చెల్లుబాటు అవుతుందని చెబుతూ.. ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారు. ఈ సమస్యపై 040-69440000 నంబర్‌కు లేదా స్థానిక డిపో మేనేజర్లకు కంప్లైంట్ చేయవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

## గ్రూప్-1 ర్యాంకర్లకు బిగ్ రిలీఫ్..

### సింగిల్ బెంచ్ తీర్పు సస్పెండ్ చేసిన హైకోర్టు

**తెలంగాణ:** హైకోర్టులో గ్రూప్-1 ర్యాంకర్లకు బిగ్ రిలీఫ్ దక్కింది. టీజీపీఎస్సీ అప్పీల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ నేడు విచారణ జరిపింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. టీజీపీఎస్సీకి, గ్రూప్ 1 ర్యాంకర్లకు ఊరట కలిగిస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేసింది. అనంతరం విచారణను అక్టోబర్ 15వ తేదీకి వాయిదా వేసింది. గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్లపై గతంలో సింగిల్ బెంచ్ కీలక తీర్పు ఇచ్చింది. గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయాలని, లేదంటే రద్దు చేయాలని ఆదేశించింది. ఈ తీర్పుతో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో ఉత్తీర్ణులైన ర్యాంకర్లలో ఆందోళన మొదలైంది. ఫలితాలు వచ్చాక కూడా తమ భవిష్యత్తుపై గందరగోళం నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ మెయిన్స్ పరీక్షలు పారదర్శకంగా జరిగాయని, సింగిల్ బెంచ్ తీర్పు వల్ల తమకు అన్యాయం జరుగుతుందని ఆందోళనలు చేపట్టారు. ఈ వ్యవహారంపై రాజకీయ పార్టీలు కూడా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించుకున్నాయి. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. గ్రూప్-1 పోస్టులను ఒక్కో పోస్టును రూ. 3 కోట్లకు అమ్ముకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థత వల్లే పరీక్షల నిర్వహణలో గందరగోళం నెలకొందని ఆరోపణలు చేశారు. దీనిపై కాంగ్రెస్ నేతలు కూడా తీవ్రంగా స్పందించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఈ కేసు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. రీవాల్యు యేషన్ అనేది సర్వీస్ కమిషన్ నిబంధనల ప్రకారం ఉండాలని పేర్కొన్నారు. దీనికి ఏజీ అలాంటి సంఘటనలు జరగలేదని తెలిపారు. అలాగే, మెయిన్స్ పరీక్షలను ఎన్ని భాషల్లో నిర్వహించారని కోర్టు అడగగా.. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో నిర్వహించామని ఏజీ వివరించారు. ఈ వాదనలు విన్న డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ తీర్పుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'చాలా డెలికేట్ పదాలు వాడారు' అని వ్యాఖ్యానించింది. సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేసింది. ఈ నిర్ణయంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. తుది తీర్పునకు లోబడి తదుపరి నిర్ణయం ఉంటుందని వ్యాఖ్యనించింది. అనంతరం విచారణను అక్టోబర్ 15వ తేదీకి వాయిదా వేసింది. దీంతో గ్రూప్ 1 నియామకాలకు దాదాపు అడ్డంకి తొలిగిపోయినట్లయింది.

## వాహనదారులకు అలర్ట్.. ఈనెల 30 లాస్ట్ డేట్..

**తెలంగాణ:** కేంద్ర రవాణా శాఖ 2019 మార్చి 31కి ముందు కొనుగోలు చేసిన వాహనాలకు హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు తప్పనిసరి చేసింది. ఈ నంబర్ ప్లేట్లను ఈ నెల 30వ తేదీ లోపు బిగించుకోవాలని గడువు విధించింది. గడువులోగా మార్చుకోకుంటే బీమా, పొల్యూషన్ ధ్రువపత్రాల జారీ నిలిచిపోతుంది. అమ్మకాలు, కొనుగోళ్లు కూడా సాధ్యం కావు. నకిలీ నంబర్ ప్లేట్లకు అడ్డుకట్ట వేయడం, వాహనాల భద్రతను పెంచడం, నేరాలను నియంత్రించడం వంటి లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది. హెచ్ఎస్ఆర్‌పీ నంబర్ ప్లేట్లు దూరం నుంచి కూడా స్పష్టంగా కనిపించేలా.. ప్రత్యేకమైన లేజర్-బ్రాండెడ్ హోలోగ్రామ్, ఇన్ఫ్రారెడ్ లేజర్ నంబర్ వంటి భద్రతా ఫీచర్లతో రూపొందించారు. వాహనం రకం ప్రకారం రూ. 320 నుంచి రూ. 860 వరకు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

వాహనదారులు bookmyhsrp.comలో లేదా సంబంధిత వెబ్‌సైట్‌లో తమ వాహన వివరాలు, వ్యక్తిగత వివరాలు నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ తీసుకున్న తర్వాత, నిర్దేశించిన తేదీన వాహన షోరూంకు వెళ్లి నంబర్ ప్లేట్ బిగించుకోవాలి. అనంతరం ఆన్‌లైన్‌లో తిరిగి వివరాలు నమోదు చేయాలి. అయితే, కేంద్రం అమలు చేస్తున్న వాహన సారథి పోర్టల్‌కు, రాష్ట్ర ప్రభుత్వ రవాణాశాఖ డేటాబేస్‌కు మధ్య అనుసంధానం సరిగా లేకపోవడం వల్ల సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు.




హెచ్ఎస్ఆర్‌పీ నంబర్ ప్లేట్ లేకుండా వాహనాన్ని అమ్మడం లేదా కొనడం, ఆర్.సి పత్రాలలో పేరు మార్చుకోవడం సాధ్యం కాదు. అంతేకాకుండా బీమా, పొల్యూషన్ ధ్రువపత్రాల జారీ కూడా నిలిచి పోతుంది. నాన్-ట్రాన్స్‌పోర్టు వాహనాల రిజిస్ట్రేషన్ గడువు 15 ఏళ్లు ఉంటుంది. గడువు ముగిసిన తర్వాత దానిని తప్పనిసరిగా పునరుద్ధరించుకోవాలి. ఈ పని చేయకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలు ప్రమాదానికి గురైతే బీమా పరిహారం పొందలేరు. 2019 మార్చి 31కి ముందు వాహనాలు కొనుగోలు చేసిన వాహనదారులు వెంటనే అప్రమత్తమై తమ పాత నంబర్ ప్లేట్లను మార్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

## కుక్కగోరు గుచ్చుకొని యువకుడు మృతి..

**భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. పెంపుడు కుక్క గోరు గుచ్చుకోవడంతో ఓ యువకుడు రేబిస్ లక్షణాలతో మరణించాడు. అనుకోని విధంగా గోరు గుచ్చుకోవటం.. ఆ తర్వాత గాయాన్ని నిర్లక్ష్యం చేయటంతో యువకుడి ప్రాణం పోయింది. కుక్క కాటు లేదా గోరు గుచ్చుకోవడం ద్వారా సంక్రమించే రేబిస్ లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత 25 ఏళ్లుగా పోలీసు శాఖలో సేవలందిస్తున్న మంజారియా అనే అధికారి ఐదు రోజుల క్రితం అకస్మాత్తుగా తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యారు. అనుకోని విధంగా తన పెంపుడు కుక్క గోరు గుచ్చుకోవటంతో రేబిస్ వ్యాధి లక్షణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ ఇటువంటి విషాదకర ఘటనే చోటు చేసుకుంది. పెంపుడు కుక్క గోరు గుచ్చుకోవడం వల్ల ఒక యువకుడు రేబిస్ వ్యాధితో మరణించాడు. ఏడూళ్లబయ్యారం గ్రామానికి చెందిన సందీప్ అనే పాతికేళ్ల యువకుడు రెండు నెలల క్రితం ఒక కుక్కపిల్లను ఇంటికి తీసుకొచ్చా డు. అయితే దానిని మచ్చిక చేసుకునే క్రమంలో సందీప్ తండ్రిని కుక్క కరిచింది.

అదే సమయంలో అక్కడే ఉన్న సందీప్ చేతికి కుక్క కాలి గోరు గుచ్చుకుంది. తండ్రికి వెంటనే చికిత్స చేయించిన సందీప్.. తన గాయాన్ని చిన్నదే కదా అని నిర్లక్ష్యం చేశాడు. గోరు గుచ్చుకున్న గాయం మానిపోయినా.. కొన్ని రోజుల తర్వాత సందీప్‌లో రేబిస్ లక్షణాలు కనిపిం చడం మొదలయ్యాయి. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, బలహీనత, అయోమయం వంటి లక్షణాలతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరా డు. దురదృష్టవ శాత్తు.. సోమవారం నాడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో అతడి కుటుం బంలో తీవ్ర విషాదం అలుముకుంది.

### అస్సలు నిర్లక్ష్యం చేయకండి..

కుక్క కాటు లేదా గోరు గుచ్చుకోవడం ద్వారా సంక్రమించే రేబిస్ వ్యాధి అత్యంత ప్రమాదకరమని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ వైరస్ మెదడు, ఆ తర్వాత నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. సాధారణంగా కుక్క కాటు తర్వాత లక్షణాలు కనిపించడానికి కొన్ని వారాల నుంచి నెలల సమయం పడుతుందని తెలి పారు. ఒకసారి జ్వరం, తలనొప్పి, గందరగోళం, నీటిని చూస్తే భయపడటంవంటి లక్షణాలు కనిపిస్తే రోగిని రక్షించడం దాదాపు అసాధ్యమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

చిన్న గాయం కదా అని నిర్లక్ష్యం చేయకు ండా వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆస్పత్రికి లేదా వైద్యుడిని సంప్రదించి రేబిస్ వ్యాక్సిన్‌ను తప్పకు ండా వేయించుకోవాలి. పెంపుడు కుక్కలకు, పిల్లుల కు క్రమం తప్పకుండా రేబిస్ వ్యాక్సిన్ వేయించాలి. ఇది వాటి ఆరోగ్యానికే కాకుండా కుటుంబ సభ్యుల ందరి రక్షణకు కూడా ఎంతో అవసరం.




## సిబిల్ స్కోర్ ఆధారంగా రుణాలు..

**తెలంగాణ:** పట్టణాల్లో చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వీధి వ్యాపారులకు ప్రోత్సాహం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మున్సిపల్ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో "లోక్ కల్యాణ్ మేళా" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ మేళా ద్వారా ఆర్థిక సాయం, సామాజిక భద్రతతో పాటు రుణ సౌకర్యాలను అందించి వ్యాపారస్తులకు నూతన అవకాశాలను కల్పించడం ప్రధాన ఉద్దేశంగా ఉంది. అసిఫాబాద్ జిల్లాలో కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

కూరగాయలు, పండ్లు, బజ్జీలు, కొబ్బరి బోండాలు అమ్ముకునే తోపుడు బండ్ల వ్యాపారులు మాత్రమే కాకుండా ప్రధాన రహదారుల వద్ద దుస్తులు, ప్లాస్టిక్ వస్తువులు విక్రయించే వారినీ ఈ పథకంలో చేర్చుతున్నారు. పీఎం స్వనిధి పథకం కింద కొత్త దరఖాస్తులను స్వీకరించి.. బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరగా పరిష్కరించే చర్యలు చేపడుతున్నారు. అంతేకాక, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సహకారంతో ఆహార విక్రేతలకు నాణ్యతపై శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు కూడా మేళాలో భాగంగా ఉంటాయి. ఇప్పటివరకు కాగజ్‌నగర్‌లో 3,125 మంది రుణాలకు దరఖాస్తు చేసుకోగా.. 2,900 మందికి రూ.3 కోట్లు మంజూరయ్యాయి. తాజాగా 100 మంది కొత్త వ్యాపారులను గుర్తించి, వారిలో 25 మందికి రుణాలు అందించే దిశగా చర్యలు ప్రారంభించారు. బ్యాంకులు తిరస్కరించిన 66 దరఖాస్తులు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించిన 31 కేసులు, సామాజిక భద్రతపై చర్చించిన 39 కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

### మూడు విడతలుగా రుణం మంజూరు..

రుణ పరిమితిని మూడు విడతలుగా పెంచుతూ రూ.15,000, రూ.25,000, రూ.50,000 వరకు మంజూరు చేయనున్నారు. అంతక ముందు ఈ లోన్ విలువ రూ.10 వేలు, రూ.20 వేలు, రూ.30 వేలుగా ఉండేది. వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక శిక్షణా శిబిరాలు కూడా నిర్వహించనున్నారు. కల్తీ లేని ఆహార పదార్థాల వినియోగం, నాణ్యత ప్రమాణాలు పాటించడం, లైసెన్సుల జారీ వంటి అంశాలపై విక్రేతలకు అవగాహన కల్పిస్తారు. బ్యాంకులు, డిజిటల్ పేమెంట్ అగ్రిగేటర్లు, టౌన్ వెండింగ్ కమిటీలు, ఎన్‌జీఓలు, విక్రేత సంఘాలు ఈ ప్రచారంలో భాగమవుతాయి. రుణాల కోసం తప్పనిసరిగా సిబిల్ స్కోర్ అవసరం అని.. పత్రాలను పరిశీలించి అర్హులైన వారికి మాత్రమే ఆర్థిక సాయం అందజేస్తామని జిల్లా మిషన్ కోఆర్డినేటర్ జాడి మోతీరాం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వీధి వ్యాపారులకు ఆర్థికంగా బలాన్నిచ్చి, సామాజిక భద్రతను అందించే దిశగా ముందడుగు వేస్తోంది.

## త్వరలోనే 5 ఎకరాల్లో 7 కోర్టులకు బిల్డింగ్‌లు

**తెలంగాణ:** సుమారు 52 ఏళ్ల పాత భవనానికి ఇప్పుడు మోక్షం లభించబోతుంది. అదే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కోర్టు బిల్డింగ్. సుమారు 5.01 ఎకరాల విస్తీర్ణంలో.. రూ.81.26 కోట్ల వ్యయంతో మత్తంగా 7 కోర్టులు భవనాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెడీ అయ్యింది. ఇప్పటికే ప్రభుత్వం ఈ భవనాల నిర్మాణం కోసం కావాల్సిన రూ.81.26 కోట్ల నిధులను విడుదల చేసింది. సెప్టెంబర్ 27న కొత్త కోర్టు భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు 52 సంవత్సరాల క్రితం అనగా 1973లో కట్టిన భవనాల్లోనే కోర్టును నిర్వహిస్తున్నారు. అయితే ఈ బిల్డింగ్ ప్రస్తుతం అవసరాలకు సరిపోకపోవడంతో..కొత్త భవనాలను నిర్మించనున్నారు.

52 సంవత్సరాల క్రితం అనగా 1973లో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తాత్కాలిక బిల్డింగ్‌లో.. మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టును ప్రారంభించారు. ఆ తర్వాత నాలుగేళ్లకు అనగా 1977లో పక్కా భవనం నిర్మించారు. ఆ ఏడాది నుంచి కోర్టు కార్యకలాపాలు ఈ భవనం నుంచే కొనసాగుతున్నాయి. అయితే జనాభా పెరగడంతో.. ఈ బిల్డింగ్‌లోని వసతులు ప్రస్తుతానికి సరిపోవడం లేదు. దీంతో కోర్టుల కోసం కొత్త భవనాలను నిర్మించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో వినిపిస్తుంది. అయితే తాజాగా రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందిస్తూ.. కొత్త కోర్టు భవనాలకు నిధులు మంజూరు చేసింది. జిల్లా కేంద్రంలో కోర్టు సముదాయాన్ని నిర్మించడానికి అధికారులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనిలో భాగంగా ప్రస్తుతం ఉన్న పాత భవనం స్థానంలోనే కొత్త బిల్డింగులను నిర్మించనున్నారు. అయితే ఈ కొత్త భవనాలు నిర్మించేదాకా.. కోర్టులను అద్దె భవనాల్లోకి తరలించనున్నారు. త్వరలోనే నిర్మించబోయే కొత్త బిల్డింగ్‌లను జీ ప్లస్ 4 పద్ధతిలో నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రెడీ చేశారు. కొత్త బిల్డింగుల నిర్మాణంలో భాగంగా ఏడు కోర్టులకు భవనాలు, ప్రతి దానికి కోర్టు హాల్స్ నిర్మించనున్నారు. ఏడు కోర్టుల్లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొదలు డిస్ట్రిక్ట్ కోర్టులకు బిల్డింగ్‌లు నిర్మించనున్నారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యింది. సెప్టెంబర్ 27న శంకుస్థాపన చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 52 ఏళ్ల తర్వాత కొత్త బిల్డింగ్ నిర్మాణ పనులు మొదలు కావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్ని అత్యాధునిక హంగులతో ఈ బిల్డింగులను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది నాటికి వీటి నిర్మాణం పూర్తి చేసి.. కోర్టు కార్యక్రమాలను ఈ కొత్త బిల్డింగుల్లోనే ప్రారంభించాలని భావిస్తున్నారు.

# జీఎస్‌టీ అధికారిపై సస్పెన్షన్ వేటు



ఏపీ: ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ రాజధాని అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తిరుపతి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. కొన్ని రోజుల క్రితం ఆయన ఏపీ రాజధాని అమరావతి మునిగిపోయిం దంటూ తన ఫేస్‌బుక్ ఖాతాలో పోస్ట్ చేశారు. అది వైరల్ కావడంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనిపై ఆయనను వివరణ ఇవ్వాల్సిందిగా నోటీసు జారీ చేసింది. అయితే బోస్ ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. బోస్ ఇచ్చిన సమాధానం సంతృప్తికర ంగా లేకపోవడతో.. తాజాగా బోస్‌ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. అసలేం జరిగిందంటే..

జీఎస్‌టీ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సుభాష్ చంద్రబోస్ ఆగస్టు 19న తన ఫేస్‌బుక్‌లో రాజధాని అమరావతి మునిగిపోయిందంటూ ఒక పోస్ట్ చేశారు. పైగా అమరావతినే ఒక రిజర్వాయర్‌గా కడితే సరిపోతుంది కదా.. ఒక్క వర్షం.. అమరావతి జలమయం అంటూ వ్యంగ్యంగా పోస్టులు చేశారు. ఇవి కాస్త సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవ్వడమే కాక తీవ్ర స్థాయిలో విమర్శలు కూడా వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన సర్కార్.. దీనిపై వివరణ కోరుతూ.. ఆగస్టు 21న బోస్‌కు మెమో జారీ చేసింది.

ప్రభుత్వం జారీ చేసిన నోటీసుపై స్పందిస్తూ.. ఈనెల అనగా సెప్టెంబర్ 3న బోస్ గవర్నమెంట్‌కి వివరణ ఇచ్చారు. 'నా ఫేస్‌బుక్ అకౌంట్ అనేది నా పర్సనల్. దానిలో నేను ప్రభుత్వ ఉద్యోగిని అని ఎక్కడా చెప్పలేదు. అసలు ఆ ఎఫ్‌బీ అకౌంట్ నాది కాదని కూడా చెప్పవచ్చు. కానీ నేను అలా చెప్పను. నేను ప్రభుత్వం మీద ఒక్క కామెంట్ కూడా చేయలేదు.. అలానే సర్కార్ విధానాలను తప్పుపట్టలేదు. పక్క రాష్ట్రాల రాజధానులైన హైదరాబాద్, చెన్నై వంటి నగరాలు కూడా వర్షాలకు తరచుగా మునిగిపోతుంటాయి. అలానే ఏపీ రాజధాని అమరావతి కూడా మునిగి పోయిందంనే ఉద్దేశంతో నేను ఆ పోస్ట్ చేశాను' అని తెలిపారు. అలానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం విమర్శలను స్వాగతిస్తారని చెప్పుకొచ్చారు. పైగా సుప్రీం కోర్టు కూడా విమర్శల వల్లే ప్రజాస్వామ్యం బలపడుతుందని చెప్పుకొచ్చింది అంటూ ప్రభుత్వానికి తన వివరణ సమర్పించారు బోస్. అయితే ఆయన వివరణను సర్కార్ తిరస్కరించింది. 'గవర్నమెంట్ ఎంప్లాయి సోషల్ మీడియాలో చేసే పోస్టులు, వ్యాఖ్యలను వారి వ్యక్తిగతమైనవిగా పరిగణించలేము. ఎందుకంటే ప్రజలంతా వాటిని చూస్తారు. ఉన్నత స్థాయిలో ఉన్న అధికారిగా ఆయన చేసిన పోస్ట్, వ్యాఖ్యలు ప్రజలను ప్రభావితం చేస్తాయి' అని ప్రభుత్వం తెలిపింది. ఆయన ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేదంటూ.. ప్రభుత్వం బోస్ ఇచ్చిన వివరణను తోసి పుచ్చింది. సర్వీసు రూల్స్‌ని అతిక్రమించారే కారణంతో ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈమేరకు జీఎస్టీ చీఫ్ కమిషనర్ అహ్మద్ బాబు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. బోస్‌ని విధుల నుంచి సస్పెండ్ చేశామని.. తదుపరి విచారణ కొనసాగుతుందని పేర్కొన్నారు.



## పింఛన్‌దారులకు అలర్ట్..

ఆంధ్రప్రదేశ్: అక్టోబర్ నెల పింఛన్లకు సంబంధించి పింఛన్‌దారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పథకం కింద దివ్యాంగులు, వృద్ధులు. వితంతువులకు ఏపీ ప్రభుత్వం ప్రతి నెలా పింఛన్లు అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే దివ్యాంగ పింఛన్లలో అనర్హులు ఎక్కువమంది ఉన్నారనే అనుమానంతో ప్రభుత్వం ఇటీవల వైకల్య నిర్ధరణ పరీక్షలు నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా సదరం ప్రత్యేక శిబిరాలు నిర్వహించిన ఏపీ ప్రభుత్వం.. దివ్యాంగుల వైకల్య శాతాన్ని పరిశీలించింది. వైద్యులు ఇచ్చిన నివేదికల ఆధారంగా దివ్యాంగ పింఛన్లలోని కొంతమంది లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసింది ఏపీ ప్రభుత్వం. వైకల్య శాతం 40 కంటే తక్కువగా ఉన్నట్లు తేలిన వారికి నోటీసులు అందించారు. దీంతో దివ్యాంగ పింఛన్లు పొందేవారిలో ఆందోళన వ్యక్తమైంది. వైకల్యం ఉన్నప్పటికీ తక్కువ శాతం చూపుతున్నారంటూ ఆందోళనలు వ్యక్తమయ్యాయి.

ఈ నేపథ్యంలో ఇలాంటి వారికి అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పించిన ఏపీ ప్రభుత్వం.. నోటీసులు అందుకున్నవారిలో 90 శాతానికి పైగా అప్పీలు చేసుకోవటంతో నోటీసులు అందించిన వారందరికీ కూడా సెప్టెంబర్ నెలలో పింఛన్లు అందించాలని నిర్ణయించింది. ఆ మేరకు నోటీసులు అందుకున్న లబ్ధిదారులకు కూడా సెప్టెంబర్ నెలలో పింఛన్లు అందించారు. ఇక దివ్యాంగ పింఛన్ల జాబితాలో ఉంటూ నోటీసులు అందుకున్న వారిలో ఎవరైనా వృద్ధులు, వితంతువుల కేటగిరీలోకి వచ్చే వారుంటే.. అలాంటి వారిని ఆయా పింఛన్ల రకంలోకి మార్చి పింఛన్ల ఇవ్వాలని కూడా నిర్ణయించారు. అలాంటి వారికి కూడా నోటీసులు ఇచ్చారు. అయితే నోటీసులతో సంబంధం లేకుండా సెప్టెంబర్ నెలలో అందరికీ పింఛన్లు అందగా.. ఇప్పుడు అక్టోబర్ నెల రావటంతో నోటీసులు అందుకున్న వారిలో ఆసక్తి మొదలైంది.

ఈ క్రమంలోనే ఏపీలో పింఛన్లపై కీలక అప్ డేట్ వచ్చింది. పింఛన్ వెరిఫికేషన్‌లో భాగంగా గత నెలలో పింఛన్ రద్దు లేదా పింఛన్ రకం మార్పు లేదా పింఛను కొనసాగింపు నోటీసులు అందుకున్న వారికి తదుపరి సదరం అసెస్‌మెంట్ అయ్యేంతవరకు పింఛన్ కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. నోటీసులు అందుకున్నవారు అప్పీలు చేసుకోగా.. అలాంటి వారికి రీఅసెస్మెంట్ కోసం ప్రభుత్వం ఇంకా తేదీలు ఖరారు చేయలేదు. మరోవైపు అక్టోబర్ నెల సమీపిస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ నెలలో ఎవరైతే పింఛన్లు అందుకున్నారో వారందరికీ యథావిధిగా అక్టోబర్ నెల పింఛన్లు కూడా అందుతాయని తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## కోర్సుల్లో చేరితే విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు..

విశాఖపట్నం: పర్యాటకంగా అభివృద్ధి చెందుతుండటంతో హోటల్స్ సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ తక్కువ ఫీజులతో విదేశీ వంటకాల శిక్షణ ఇస్తోంది. ఏడాదిన్నర కోర్సులో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. రక్షణ రంగ ఉద్యోగులకు అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సు కూడా ఉంది. డిగ్రీలు చదివిన నిరుద్యోగులకు ఇది మంచి అవకాశం. శిక్షణ పొందిన వారికి దేశ, విదేశాల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయి.



ఈ క్రమంలో హోటల్స్, ఆతిథ్య రంగంలో ఉద్యోగాలు వస్తున్నాయి. అయితే ప్రైవేటు హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థలు మాత్రమే కాదు.. ప్రభుత్వ రంగంలో ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ తక్కువ ఫీజులతో శిక్షణ ఇస్తోంది.. ఇక్కడ విదేశీ వంటలు కూడా నేర్పించి అక్కడ ఉద్యోగ అవకాశాలు పొందేలా చేస్తారు. విశాఖపట్నంలో ఈ ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ జూపార్కు దగ్గర ఉంది.

ఈ ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో.. సర్టిఫికెట్ కోర్సు ఇన్ అడ్వాన్స్‌డ్ ట్రేడ్ ఇన్ కలినరీ ఆర్ట్స్ (ఏడాదిన్నర) అందుబాటులో ఉంది. ఈ కోర్సులో చేరేవారికి ఆరు నెలల పాటూ ఇండస్ట్రియల్ శిక్షణ అందిస్తారు.. కోర్సు ఫీజు రూ.30వేలు. ఈ ఇన్‌స్టిట్యూట్‌లో మొత్తం 80 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ శిక్షణలో సౌత్, నార్త్ ఇండియన్‌తో పాటుగా చైనీస్ వంటలు నేర్పిస్తారు. అలాగే ఏషియన్, అమెరికన్, యూరోపియన్ వంటలు కూడా ట్రైనింగ్ ఇస్తారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌లో కోర్సు పూర్తి చేసినవారికి చెఫ్, అసిస్టెంట్ చెఫ్‌తో పాటుగా చీఫ్ కుక్, కుక్ లాంటి కేటగిరీలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. అది కూడా దేశ, విదేశాల్లోని స్టార్ హోటళ్లలో ఉద్యోగాలు చేయొచ్చు. ఈ ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సు కూడా అందుబాటులో ఉంది. ఈ కోర్సులో చేరడానికి ఆరునెలల్లో పదవీ విరమణ చేసే రక్షణ రంగ ఉద్యోగులు అర్హులు. ఈ కోర్సు పూర్తి చేస్తే హోటళ్లలో కుక్‌గా ఉద్యోగంలో చేరొచ్చు. అంతేకాదు సొంతంగా హోటల్స్‌తో పాటుగా క్యాటరింగ్, కర్రీ పాయింట్‌లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే టెక్నిక్స్ ఇన్ కుకింగ్ ఐదు నెలల కోర్సు కూడా అందుబాటులో ఉంది. ఈ కోర్సులో చేరితే వెజ్, నాన్‌వెజ్, వంటల్లో మెళుకువలు నేర్పిస్తారు.. విద్యార్హత, వయసుతో సంబంధం లేదు ఎవరైనా నేర్చుకోవచ్చు. ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో కోర్సు చాలామందికి మంచి అవకాశం అని చెప్పాలి.

కొందరు డిగ్రీలు, పీజీలు చదివినా ఉద్యోగాలు రాలేదు.. అయితే చాలామంది ఈ కోర్సుల్లో చేరి శిక్షణ తర్వాత ఉద్యోగాలు సంపాదిం చారు. కొందరు విశాఖపట్నం, హైదరాబాద్ సహా పలు నగరాల్లోని హోటల్స్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. అంతేకాదు వీరికి మంచి, మంచి ఉద్యోగ ఆఫర్లు వస్తున్నాయట. విశాఖపట్నంలో కూడా ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి.. నగరంలో హోటల్ మేనేజ్‌మెంట్‌కు ప్రాధాన్యం పెరుగుతోందని చెబుతున్నారు. అలాగే విశాఖపట్నానికి విదేశీయులు వస్తుండటంతో వీరికి హోటల్స్ నుంచి మంచి డిమాండ్ ఉంది. మొత్తం మీద యువతకు, నిరుద్యోగులకు ఆతిథ్య, హోటల్స్ రంగంలో ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయి.

## ఆలయంలో ఉద్యోగిని చితకబాదిన భక్తులు..

ఏలూరు: జిల్లా ద్వారకా తిరుమలలో ఓ ఆలయ ఉద్యోగి భక్తురాలితో అసభ్యంగా ప్రవర్తించి ఉద్యోగం కోల్పోయాడు. విశాఖపట్నంకు చెందిన ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె ప్రతిఘటించి, కుటుంబ సభ్యులతో కలిసి అతడిని కొట్టారు. ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన అధికారులు, ఉద్యోగి తప్పు చేసినట్లు నిర్ధారించి అతడిని తొలగించారు. ఇదిలా ఉండగా అనకాపల్లికి చెందిన కొండలరావు అద్దాల మండపం నిర్మాణం కోసం రూ.కోటి విరాళం అందజేశారు. ఓ ఉద్యోగి ఆలయానికి వచ్చిన భక్తురాలితో అసభ్యకరంగా ప్రవర్తించి దెబ్బలు తిన్నాడు, ఉద్యోగం పోగొట్టుకున్నాడు. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలో ఈ ఘటన జరిగింది. విశాఖపట్నంకు చెందిన ఓ కుటుంబం సోమవారం సాయంత్రం చిన వెంకన్న దర్శనం కోసం ద్వారకాతిరుమల వచ్చారు. వారు టీటీడీ సదనంలో గది అద్దెకు తీసుకున్నారు. సత్రంలో గుమస్తాగా పనిచేస్తున్న నారాయణ అనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వారితో పరిచయం పెంచుకున్నాడు.

ఆ కుటుంబంలోని ఓ మహిళకు జ్వరం రావడంతో, మరుసటి రోజు విధులకు వచ్చిన ఉద్యోగి ఆమెను పలకరించాడు. "జ్వరం తగ్గిందా?" అంటూ ఆమె చేయి పట్టుకున్నాడు. దీంతో ఆగ్రహించిన ఆమె, ఉద్యోగిని కొట్టారు.. ఆ తరువాత ఆమె కుటుంబ సభ్యులు కూడా అతడిని చితకబాదారు. వెంటనే ఆలయ అధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన అధికారులు, ఉద్యోగి చేయి పట్టుకున్నది నిజమేనని నిర్ధారించారు. ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి వెంటనే స్పందించి, ఉద్యోగిని విధుల నుంచి తొలగించారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవడంతో అక్కడ పరిస్థితి సద్దుమణిగింది. ఇటీవల ఆలయంలో గదులకు సంబంధించి అవకతవకలకు పాల్పడిన ఓ ఉద్యోగిని సస్పెండ్ చేయగా.. మరో ఉద్యోగిని ఉద్యోగం నుంచి తొలగించారు. తాజాగా మరో ఉద్యోగిని తొలగించడం చర్చనీయాంశమైంది.

**రూ.కోటి విరాళం ఇచ్చిన దాత**

ద్వారకాతిరుమల చినవెంకన్న దేవస్థానం కొండపై అద్దాల మండపం నిర్మాణం కోసం ఒక దాత ముందుకు వచ్చారు. అనకాపల్లికి చెందిన విశ్రాంత ఫారెస్ట్ రేంజ్ అధికారి బొండాడ కొండలరావు తన భార్య బొండాడ కుమారి జ్ఞాపకార్థం రూ.కోటి విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని ఆయన ఆలయ ఈవో ఎన్వీఎస్ఎన్ మూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో దాతను సత్కరించారు.. స్వామివారి ప్రసాదాలను కూడా అందజేశారు. తిరుమలలో అద్దాల మండపాన్ని చూశానని.. అదే తరహాలో చిన వెంకన్న కొలువైన కొండపైన నిర్మించాలన్న సంకల్పంతో ముందుకొచ్చానని అద్దాల మండపం కట్టాలనే ఆలోచన వచ్చిందని కొండలరావు తెలిపారు. స్వామివారి సేవ కోసం దీనిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. తన ఆలోచనను అంగీకరించిన దేవస్థానం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు వెళుతున్నారా..

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు దేశ, విదేశాల నుంచి భక్తులు భారీగా తరలి వస్తారనే అంచనాలతో టీటీడీ భారీ ఏర్పాట్లు చేసింది. దర్శనం, వసతి, భద్రతకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. అయితే భక్తుల భద్రత కోసం పోలీసులు కొన్ని సూచనల చేశారు. భక్తులు ఎవరైనా తప్పిపోయినా, ఏవైనా చోరీలు జరిగినా.. వెంటనే సమీపంలో విధుల్లో ఉన్న పోలీసులు, సమీపంలోని స్టేషన్, హెల్ప్‌డెస్క్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. తిరుపతిలో ఉండే హోమ్‌స్టేలు, హోటల్స్, లాడ్జీలు ఉండగా.. బోర్డులో ఉండే ధరలకే గదులు కేటాయిం చాలంటున్నారు పోలీసులు. భక్తులకు తాగునీరు, పార్కింగ్, వాష్‌రూమ్ వసతులు బాటు కల్పించాలంటున్నారు. ఒకవేళ ఎవరైనా అమర్యాదగా ప్రవర్తించినా, అధికంగా వసూలు చేసినా కమాండ్ కంట్రోల్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. తిరుమలకు వెళ్లే జీపులు, ట్యాక్సీల్లో వెళ్లే ప్రయాణికుల నుంచి పెద్దకు రూ.110, పిల్లలకు రూ.60 ఛార్జీగా నిర్ణయించారు. ఒకవేళ ఎవరైనా అధికంగా వసూలు చేస్తే విధుల్లో ఉన్న పోలీసులు, ఆర్టీఏ సిబ్బందికి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా భక్తులు బైక్ రైడర్లు, రెంటల్ కార్లు కూడా అందుబాటులో ఉన్నాయి.



తిరుపతిలో ఆటోవాలాలు అధిక ఛార్జీలు వసులు చేసినా, అమర్యాదగా ప్రవర్తించినా డయల్ 112, 80999 99977 నంబరుకు ఫిర్యాదు చేయొచ్చు. ట్రాఫిక్ పైనా సమాచారం ఇవ్వొచ్చు. ఇకవేళ ఎవరైనా భక్తులు మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే 'సీఈఐఆర్.కామ్' పోర్టల్‌లో నమోదు చేయాలి. మొబైల్ హంట్ వాట్సప్ నంబర్‌కు హాయ్ అని టైప్ చేస్తే వచ్చే లింక్ ద్వారా వివరాలు నమోదు చేయగానే ఫిర్యాదు స్వీకరి స్తారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌పై కూడా భక్తులు ఫిర్యాదు చేయొ చ్చు..

## రూ.10వేల నుంచి రూ.50వేలు ఇస్తారు..



ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం వీధి వ్యాపారుల అభివృద్ధికి ప్రత్యేకంగా లోక్ కల్యాణ్ మేళాను నిర్వహిస్తోంది. ఏలూరు జిల్లాలో ఈ నెల 24 నుంచి ప్రత్యేక మేళాలు జరుగుతున్నాయి. ఈ మేళా ద్వారా వీధి వ్యాపారులకు వివిధ పథకాలతో అనుసంధానం చేసి, గుర్తింపు, ఆరోగ్య కార్డులు అందజేస్తారు. అంతేకాకుండా, డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పిస్తారు. అర్హులైన వారికి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు రుణాలు 7 శాతం వడ్డీతో ఇస్తారు. సక్రమంగా వాయిదాలు చెల్లిస్తే వడ్డీ రాయితీ కూడా లభిస్తుంది. అయితే వీరి కోసం లోక్ కల్యాణ్ మేళాను తీసుకొచ్చారు. ఏలూరు జిల్లాలో ఈ నెల 24 నుంచి ప్రత్యేక మేళాలు నిర్వహిస్తున్నారు. వీధి వ్యాపారులను వివిధ పథకాలతో కలుపుతారు.. ఈ మేళాతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. ఏలూరు జిల్లాలో ఉన్న 10,751 మంది వీధి వ్యాపారులకు దీని ద్వారా ప్రయోజనం చేకూరుతుంది.

వీధి వ్యాపారాలకు మేళాలో వారి అర్హత ప్రకారం 8 పథకాలను అనుసంధానం చేస్తారు. వారికి గుర్తింపు, ఆరోగ్య కార్డులు ఇస్తారు. ఏలూరు జిల్లాలో 2,127 మంది వీధి వ్యాపారులు డిజిటల్ చెల్లింపులు చేయడం లేదు.. వారికి డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పిస్తారు. గతంలో నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వేలో రుణాలు తీసుకోవడానికి అర్హులైన వారిని గుర్తించారు. ఈసారి రుణ పరిమితిని పెంచారు.. రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు రుణం ఇస్తారు. 7 శాతం వడ్డీతో ఈ రుణాలు ఇస్తారు. గతంలో జిల్లాలో 6,748 మందిని రుణాలకు అర్హులుగా గుర్తించారు. వారికి 7 శాతం వడ్డీతో రుణాలు ఇస్తారు. ఇంతకు ముందు రూ.10 వేలు ఉన్న రుణం ఇప్పుడు రూ.15 వేలకు పెరిగింది. గతంలో రూ.10 వేలు తీసుకొని చెల్లించిన వారికి ఇప్పుడు రూ.25 వేలు ఇస్తారు. అలాగే రూ.20 వేలు తీసుకొని బాకీ తీర్చిన వారికి రూ.50 వేలు ఇస్తారు. జిల్లాలోని వీధి విక్రయదారులు, హోటళ్ల నిర్వాహకులకు మెలకువలు నేర్పించేందుకు మేళాలు జరగనున్నాయి. ఈ మేళాలు నూజివీడులో ఇవాళ నిర్వహించారు.

మొత్తం 988 మందికి శిక్షణ ఇస్తారు. ఇందులో ఏలూరులో 430, జంగారెడ్డిగూడెంలో 351, నూజివీడులో 207 మంది ఉన్నారు. వీధి వ్యాపారులు హోటల్స్‌లో తయారుచేసే ఆహార పదార్థాలు రుచికరంగా, శుభ్రంగా ఉండేలా చూస్తారు.. ఈ మేళాలో శిక్షణ ఇస్తారు. మెప్మా పీడీ పి.మాధవి ఈ విషయాన్ని తెలిపారు. ఈ మేళాను 27న చింతలపూడిలో, ఈ నెల 29న ఏలూరు, జంగారెడ్డిగూడెం పట్టణాల్లో నిర్వహిస్తారు.'ఒకవేళ సక్రమంగా వాయిదాలు చెల్లిస్తే వడ్డీగా చెల్లించిన నగదును రాయితీ రూపంలో తిరిగి పొందే అవకాశం' ఉంది అంటున్నారు. వీధి వ్యాపారుల్లో ఎవరైతే లోన్ తీసుకున్న డబ్బులు సక్రమంగా తిరిగి చెల్లిస్తారో వాళ్లకు అత్యవసరంగా డబ్బులు కావాల్సి వస్తే అనుసంధానమైన రూపే క్రెడిట్ కార్డులు ఇస్తారు. వీధి వ్యాపారులు డబ్బుల కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు అంటున్నారు అధికారులు.

## రూ.1,430 కోట్లతో 352 వంతెనలు పునర్నిర్మాణం



ఆంధ్రప్రదేశ్: రాష్ట్రంలో శిథిలమైన వంతెనల పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.1,430 కోట్లు కేటాయించేందుకు సిద్ధం అవుతోంది. అసెంబ్లీ వేదికగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఈ ప్రకటన చేశారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1,032 కోట్లతో రోడ్లను బాగు చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 352 బ్రిడ్జిల పునర్నిర్మాణానికి నిధులు కోరినట్లు ఆయన వెల్లడిం చారు. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ పాలన 5 ఏళ్లలో ఏపీలో రోడ్లు, వంతెనల నిర్వహణ సరిగా లేదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చాలా రోడ్లను బాగు చేశామని చెప్పుకొచ్చారు. వర్షాలు తగ్గిన తర్వాత మిగిలిన పాడైన రోడ్లను బాగు చేస్తామని తెలిపారు. న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రాజెక్ట్‌లో రాష్ట్ర వాటా చెల్లించి ఉంటే, ఇప్పటికే చాలా రోడ్లు విస్తరించి ఉండేవన్నారు. దీనిలో భాగంగా ఏపీ వాటా కింద రాష్ట్రానికి రూ.1,920 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఆ మొత్తాన్ని సకాలంలో రాష్ట్రానికి చెల్లించే ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌లో 2,528 కిలోమీటర్ల మేర రోడ్ల విస్తరణ జరిగేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రహదారుల అభివృద్ధి పనుల కోసం బ్యాంకుల నుండి నిధులు తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## లేడీ నర్సుపై ట్రాన్స్‌జెండర్ల దాడి



నెల్లూరు: ఓ ఆరుగురు హిజ్రాలు.. మహిళా నర్సుపై దాడికి పాల్పడిన ఘటన నెల్లూరు జిల్లా కందుకూరులో వెలుగు చూసింది. కోవూరు రోడ్డులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి దసరా మామూలు కోసం వచ్చిన ఆరుగురు ట్రాన్స్‌జెండర్లు అక్కడున్న ఓ నర్సుపై దాడి చేశారు. డిమాండ్ చేసినంత మాత్రన డబ్బులు ఇవ్వలేనని నర్సు అన్నారు. అనంతరం ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. నర్సును ఇష్టమొచ్చినట్లు హిజ్రాలు బూతులు తిట్టారు. అనంతరం జుట్టు పట్టుకొని బయటకు ఈడ్చుకెళ్లి కొట్టారు.బట్టలు చించేసి నర్సుపై దాడి చేశారు. బాధిత నర్సు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నర్సుపై హిజ్రాల దాడికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ వైరల్ అవుతోంది.

## దుర్గమ్మ దర్శనానికి వెళ్తున్నారా.. ఏపీటీడీసీ స్పెషల్ టూర్ ప్యాకేజీ..

విజయవాడ: దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా దుర్గమ్మ భక్తులు.. అమ్మవారి దర్శనం కోసం తరలి వస్తున్నారు. దీంతో బెజవాడ ఇంద్రకీలాద్రి కిటకిటలాడుతోంది. ఈ నేపథ్యంలోనే విజయవాడ కు వచ్చే దుర్గమ్మ భక్తుల కోసం ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక టూర్ ప్యాకేజీ తీసుకువచ్చింది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వ తేదీ వరకూ.. అలాగే సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రత్యేక టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది. ఈ తేదీలలో హైదరాబాద్ - విజయవాడ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఉదయం ఐదు గంటలకు మియాపూర్ నుంచి, ఉదయం ఐదు గంటల 20 నిమిషాల నుంచి కేపీహెచ్‌బీ నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. కూకట్ పల్లి నుంచి ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు, అమీర్ పేట నుంచి ఉదయం 5 గంటల 50 నిమిషాలకు విజయవాడకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. అలాగే బేగంపేట్ నుంచి ఉదయం 5.55 గంటలకు.. దిల్‌సుఖ్‌నగర్ నుంచి ఉదయం 6.15 గంటలకు.. ఎల్బీనగర్ నుంచి ఉదయం 6 గంటల 25 నిమిషాలకు విజయవాడకు బస్సులు బయల్దేంతాయని ఏపీటీడీసీ తెలిపింది. దుర్గమ్మ దర్శనం పూర్తైన అనంతరం.. హైదరాబాద్‌లోని ఆయా ప్రాంతా లకు రాత్రి 11 గంటలకు చేరుకుంటాయని ఏపీటీడీసీ వెల్లడించింది. మరిన్ని వివరాల కోసం 77298 30011, 77298 20011 నంబర్లను సంప్రదించాలని సూచించింది.

**దుర్గగుడిలో భక్తుల రద్దీ**

మరోవైపు దుర్గ గుడిలో భక్తుల రద్దీ నెలకొంది. ప్రొటోకాల్ దర్శనాల తాకిడి ఎక్కువైంది. దీంతో



సామాన్య భక్తులు మంగళవారం ఇబ్బందులు పడ్డారు. అలాగే వీఐపీల కోసం ప్రత్యేక వేళలను అధికారులు కేటాయించారు. అయినప్పటికీ వీటిని ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. వీఐపీలు, ప్రోటోకాల్ ప్రముఖులు తమకు కేటాయి ంచిన సమయంలో కాకుండా నచ్చినప్పుడు రావటంతో సాధారణ భక్తులు ఇబ్బందులు పడుతున్నా రని విమర్శలు వస్తున్నాయి. దీంతో వీఐపీలు వారికి కేటాయించిన సమయాల్లోనే దర్శనం కోసం రావాలని ఆలయ ఈవో శీనానాయక్ విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 నుంచి 9గంటలవరకు, మధ్యాహ్నం 3నుంచి 5 గంటల వరకు ప్రొటోకాల్ దర్శనాలకు కేటాయిం చారు.

**దుర్గ గుడిలో వీఐపీ దర్శనాలు రద్దు**

మరోవైపు విజయవాడ దుర్గగుడిలో బుధవారం సాయంత్రం వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ బుధవారం విజయవాడకు రానున్నారు. సాయంత్రం దుర్గమ్మను దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ బుధవారం సాయంత్రం మూడు గంటల నుంచి 5 గంటల మధ్య కనకదుర్గమ్మను దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలోనే వీఐపీ బ్రేక్ దర్శనాలను నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

ఉత్తేజిత దినపత్రిక





# టికెట్ ధరల పెంపును సస్పెండ్ చేసిన హైకోర్ట్..

పవన్ కళ్యాణ్, సుజీత్ కాంబినేషన్‌లో రూపొందిన 'ఓజీ' చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కానుంది. అయితే, విడుదలకు ముందే తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. టికెట్ ధరల పెంపును నిలిపివేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపి కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్ పరిధిలోని పోలీస్ కమిషనర్, జిల్లాల పరిధిలో జాయింట్ కలెక్టర్ కు మాత్రమే మెమో జారీ చేసే అధికారం ఉంటుందని పిటిషన్ తరపు న్యాయవాది కోర్ట్ దృష్టికి తీసుకొచ్చారు. టికెట్లు అధిక రేట్లకు అమ్మకూడదనే నిబంధనలు ఉన్నాయని తెలిపారు. 'గేమ్ ఛేంజర్' రిలీజ్ సందర్భంగా హోంశాఖ అండర్ టేకింగ్ కూడా ఇచ్చిందని వివరించారు. ఈ వాదనలను పరిగణనలో తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్.. టికెట్ రేట్స్ పెంపునకు అనుమతిస్తూ జారీ చేసిన మెమోను సస్పెండ్ చేశారు. తదుపరి విచారణను అక్టోబర్ 9వ తేదీకి వాయిదా వేశారు.

'ఓజీ' సినిమా విడుదల నేపథ్యంలో స్పెషల్ షోలు, టికెట్ ధరలు కోరుతూ చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ తెలంగాణ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. దానికి అనుగుణంగా ప్రత్యేక అనుమతులిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ మెమో జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు 24న రాత్రి 9 గంటలకు ప్రీమియర్ షోలు ప్రదర్శించేందుకు అవకాశం ఇచ్చింది. దీనికి టికెట్ రేటు జీఎస్టీతో కలిపి రూ.800 అదనంగా పెంచుకోవచ్చని చెప్పింది. అలానే సెప్టెంబ ర్ 25 నుంచి అక్టోబరు 4 వరకూ.. పది రోజుల పాటు సింగిల్ స్క్రీన్స్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 (జీఎస్టీ తో కలిపి) పెంచుకోడానికి పర్మిషన్ ఇచ్చింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తం గా అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయిపోయాయి. మరికొన్ని గంటల్లో భారీ ఎత్తున ప్రీమియర్లు పడనున్నాయి. ఇప్పుడేమో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టికెట్ రేట్స్ హైక్‌ని సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్ట్ ఉత్తర్వులు జారీ చేసింది.



# రెండు వారాల రెస్ట్ తీసుకోమంటే

జూనియర్ ఎన్టీఆర్ ఇటీవల యాడ్ షూటింగ్ సమయంలో గాయపడ్డారు. డాక్టర్లు ఆయనకు రెండు వారాల బెడ్ రెస్ట్ సూచించినప్పటికీ, నిర్మాతల ఖర్చు వృథా కాకూడదని రెండో రోజే షూటింగ్‌కి హాజరయ్యారు. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో ప్రత్యేకంగా సెట్ వేసిన విషయం తెలుసుకున్న ఎన్టీఆర్, నొప్పిని భరిస్తూ కూడా తన పాత్రను పూర్తిచేశారు. ఆ తరువాతే ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకున్నారు. తన ఆరోగ్యాన్ని పక్కన పెట్టి నిర్మాతను కాపాడిన ఎన్టీఆర్ నిర్ణయం అందరినీ ఆకట్టుకుంది. అభిమానులు, సినీ వర్గాలు ఆయన డెడికేషన్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు ఆయన ఒక యాడ్ ఫిలిం షూటింగ్ సందర్భంగా కాలు జారి పడిపోయి గాయపడిన విషయం అందరికీ తెలిసిందే. ఆయనకు పెద్దగా గాయాలు కాకపోయినా డాక్టర్లు కనీసం రెండు వారాల పాటు బెడ్ రెస్ట్ అవసరం అని సూచించారు. ఈ వార్త వెలుగులోకి రావడంతో అభిమానులు, సినీ వర్గాలు ఎన్టీఆర్ ఆరోగ్యం గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యాడ్ ఫిలిం షూటింగ్ హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ప్లాన్ చేశారు. దీని కోసం ప్రత్యేకంగా భారీ సెట్ కూడా నిర్మించారు. ఈ సెట్స్ కోసం నిర్మాతలు పెద్ద ఎత్తున ఖర్చు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్టీఆర్ గాయం కారణంగా షూట్ ఆగిపోతే, ఆ సెట్‌ని మరికొన్ని రోజులు అలాగే ఉంచాల్సి వచ్చేది. దీంతో అదనపు ఆర్థిక భారమంతా నిర్మాతలపై పడేది. ఇది తెలుసుకున్న ఎన్టీఆర్, తన ఆరోగ్యాన్ని పక్కన పెట్టి వెంటనే రెండో రోజు సెట్‌కి వచ్చి షూటింగ్లో పాల్గొన్నారని సమాచారం.

అప్పటికే గాయపడి నొప్పితో ఉన్నప్పటికీ ఎన్టీఆర్ తన బాధను భరిస్తూ కెమెరా ముందుకొచ్చారు. షూటింగ్ మొత్తం కంప్లీట్ అయ్యాకే ఇంటికి వెళ్లి రెస్ట్ తీసుకున్నారని తెలిసింది. నిర్మాతల కోసం ఇంత త్యాగం చేయడం ఎన్టీఆర్ వ్యక్తిత్వం ఎంత గొప్పదో మరోసారి చూపించింది. సాధారణంగా షూటింగులో గాయపడితే చిన్ననటుడే కొద్దిరోజుల పాటు షూటింగ్‌కి డుమ్మా కొట్టేసే ఈ రోజుల్లో ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరో తనవల్ల నిర్మాత బాధపడకూడదన్న ఆలోచనతో గాయాన్ని పట్టించుకోకుండా షూటింగ్ కొనసాగించడంపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఇక ఈ విషయం బయటకు రావడంతో, అభిమానులు ఎన్టీఆర్ డెడికేషన్‌కి ఫిదా అవుతున్నారు. నెటిజన్లు కూడా సోషల్ మీడియాలో ఆయనను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఎన్టీఆర్ తీరు చూసి సినీ వర్గాలు కూడా ఆశ్చర్యపోతున్నాయి. ఇలాంటి ప్రొఫెషనలిజం ఉండడం వల్లే ఎన్టీఆర్ ఈ స్థాయికి ఎదిగారని సినీ విశ్లేషకులు అంటున్నారు. మొత్తానికి ఎన్టీఆర్ గాయం విషయం అభిమానులను కలచివేసినా, ఆయన చూపిన డెడికేషన్ మాత్రం అందరినీ మెప్పిస్తోంది. తనను నమ్మిన నిర్మాత డబ్బు వృథా కాకుండా కాపాడిన యంగ్ టైగర్ తీరును చూసి ఇది నిజమైన స్టార్‌కి మాత్రమే సాధ్యం అని అభిమానులు గర్వపడుతున్నారు. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో ఎన్టీఆర్‌కి జోడీగా రుక్మిణి వసంత్ నటిస్తోంది. దీని తర్వాత ఆయన త్రివిక్రమ్ శ్రీనివాస్ డైరెక్షన్లో ఓ మైథలాజికల్ డ్రామాలో నటించనున్నారు.

# తప్పుడు వార్తలు రాయొద్దు

'కొత్త లోక' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న నటి కల్యాణి ప్రియదర్శన్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతున్నారు. అయితే తాజాగా ఒక వెబ్‌సైట్ ఆమె వ్యక్తిగత జీవితంపై తప్పుడు కథనం ప్రచురించింది. తల్లిదండ్రులు తనను, సోదరుడిని వియత్నాం అనాథాశ్రమంలో ఉంచారని చెప్పానని ఆ కథనంలో పేర్కొన్నారు. దీనిపై కల్యాణి స్పందిస్తూ, "నేను అలాంటి మాట ఎప్పుడూ అనలేదు. దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలు ఆపండి" అని విజ్ఞప్తి చేశారు. దర్శకుడు ప్రియదర్శన్ కూతురైన కల్యాణి 'హలో', 'చిత్రలహరి'తో టాలీవుడ్‌లో మెరిసారు. తాజాగా ఆమె నటించిన కొత్త లోక రూ.270 కోట్లకు పైగా వసూలు చేసి రికార్డులు క్రియేట్ చేసింది.

'లోక చాప్టర్ 1: చంద్ర'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకోవడమే కాకుండా అందరితో సూపర్ ఉమెన్ అనిపించుకుంది మలయాళ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ . ఇప్పటివరకు రూ.270 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం హయ్యెస్ట్ కలెక్షన్లు సాధించిన మలయాళ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ చిత్రంలో కళ్యాణి అభినయం, ఆమె చేసిన ఫైట్స్‌కి ప్రేక్షకులు విజిల్స్ కొట్టారు. దుల్కర్ సల్మాన్ నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రం స్టార్ హీరోల చిత్రాల రికార్డులన్నీ దాటేసి మలయాళ ఇండస్ట్రీలో సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఈ చిత్ర



విజయంతో ఉప్పొంగిపోతోన్న కళ్యాణి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ తన కెరీర్, వ్యక్తిగత విషయాల్ని షేర్ చేసుకుంది. ఈ నేపథ్యంలోనే తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి వైరల్ అవుతోన్న ఓ విషయంపై ఆమె స్పందించారు. తాజాగా ఆ ప్రచారంపై కళ్యాణి స్పందిస్తూ.. తానెప్పుడూ అలా చెప్పలేదని, ఇలాంటి అసత్య ప్రచారాల్ని ఆపాలని ఆమె కోరారు. తాను అనని మాటల్ని అలా రాయడం సరికాదని హితవు పలికింది.

'హలో' చిత్రంతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కళ్యాణి ప్రియదర్శన్ చిత్రలహరి, రణరంగం చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. మలయాళ స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్, అలనాటి హీరోయిన్ లిస్సి(తెలుగులో దోషి నిర్దోషి, 20వ శతాబ్దం, మామాశ్రీ, ఆత్మ బంధం, చల్ మోహన్‌రంగ చిత్రాల్లో నటించింది) దంపతులకు జన్మించిన కళ్యాణి ప్రియదర్శన్ న్యూయార్క్‌లో ఆర్కిటెక్చర్ డిగ్రీ చేసింది. ఇండియా వచ్చాక నటనపై ఆసక్తితో తన డిగ్రీని పక్కనబెట్టి యాక్టింగ్‌లో శిక్షణ తీసుకుంది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన జర్నీని మొదలుపెట్టి పలు చిత్రాల్లో నటించింది. కెరీర్లో ఇన్నాళ్లూ సరైన హిట్ లేని కళ్యాణి తాజాగా ' లోక చాప్టర్ 1 : చంద్ర'తో మలయాళ ఇండస్ట్రీనే షేక్ చేసేసింది. చంద్ర' పాత్రలో ఒదిగిపోయిన కళ్యాణి సాధారణ కమర్షియల్ పాత్రలకు భిన్నంగా ఫైట్స్ చేసి తనలోని మరో కోణాన్ని చూపించింది. ఈ దెబ్బతో ఆమెకు వరుస అవకాశాలు చుట్టుముడుతున్నాయి.

# కృతజ్ఞత లేని వ్యక్తిని సంతృప్తి పరచలేవ్...

టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ఎప్పుడూ సోషల్ మీడియాలో చురుకుగా ఉంటారు. గతంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పై అభిమానాన్ని వ్యక్తపరిచుతూ, "నేను పవన్ భక్తుడిని" అంటూ పొగుడుతూ వచ్చారు. కానీ ఇటీవల ఆయన పవన్‌పై దృష్టి పెట్టడం తగ్గడం గమనార్హం. ఇలాంటి నేపథ్యంలో బండ్ల గణేష్ సంచలన ట్వీట్ చేశారు: "కొంతమంది నీ కోసం ఎంత చేస్తున్నావో చూడరు. నీవు చేయని వాటినే మాత్రమే చూస్తారు. కృతజ్ఞత లేని వ్యక్తిని ఎప్పటికీ సంతృప్తిపరచలేవు" అని పేర్కొన్నారు. నెటిజన్లు ఈ ట్వీట్ పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి చేసినట్లు విశ్లేషిస్తున్నారు.

నటుడిగా, నిర్మాతగా టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు బండ్ల గణేష్ . కొంతకాలంగా ఆయన సినిమాలకి దూరంగా ఉన్నా సినిమా ఇండస్ట్రీ మాత్రం ఆయన్ని దూరం చేసుకోలేదు. పలు సినిమాల ప్రీ రిలీజ్, సక్సెస్ మీట్లకు హాజరవుతూ ఆయన చేసే కామెంట్స్ తెగ వైరల్ అవుతుంటారు. బండ్ల గణేష్ ఈవెంట్‌కి వస్తున్నాడంటే కచ్చితంగా రచ్చ జరుగుతుందని ప్రేక్షకులు ఫిక్స్ అయిపోతారు. తనకు నచ్చిన వ్యక్తిపై ఎంతగా ప్రశంసలు కురిపిస్తాడో.. ఎవరైనా నచ్చకపోతే ట్వీట్ల ద్వారా సెటైర్లు వేస్తుంటారు. పవన్ కళ్యాణ్ కి భక్తుడినని చెప్పుకునే బండ్ల గణేష్ ఆయన్ని ఎవరైనా అంటే ఊరుకోడు. గతంలో ఈశ్వరా.. పరమేశ్వరా.. పవనేశ్వరా.. అంటూ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఆయన ఇచ్చిన స్పీచ్ తెగ వైరల్ అయింది. పవన్ కళ్యాణ్‌ని ప్రశంసలతో ఉక్కిరిబిక్కిరి చేసే బండ్ల గణేస్ ఈ మధ్యకాలంలో ఆయన ఊసు పెద్దగా ఎత్తడం లేదు. ఇటీవల పవన్ కళ్యాణ్ సినిమా ఈవెంట్లకి ఆయన్ని ఆహ్వానించకపోవడంతో అలిగినట్లు తెలుస్తోంది. ఈ



క్రమంలోనే తాజాగా బండ్ల గణేష్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.

'కొంతమంది నీ కోసం ఎంత చేస్తున్నావో చూడరు. నీవు చేయని వాటినే మాత్రమే చూస్తారు. కృతజ్ఞత లేని వ్యక్తిని ఎప్పటికీ సంతృప్తిపరచలేవు' అంటూ బుధవారం ఉదయం బండ్ల గణేష్ ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్ పవన్ కళ్యాణ్ కళ్యాణ్‌ని ఉద్దేశించే చేసి ఉంటాడని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన 'ఓజీ' ఈవెంట్‌కి ఆయన్ని ఆహ్వానించకపోవడంతో అలిగి ఇలా కామెంట్ చేసి ఉంటాడని అనుకుంటున్నారు. బండ్ల గణేష్ ట్వీట్‌కి నెటిజన్లు స్పందిస్తూ.. నీ గురించి నువ్వే చెప్పుకుంటున్నట్లు ఉంది, అన్నా ఓజీ ప్రీమియర్ ఎక్కడ చూస్తున్నారా, మాకు ఓజీ టిక్కెట్ ఇవ్వొచ్చుగా, నిన్ను 'ఓజీ' ఈవెంట్‌కి పిలవలేదని మండుతున్నట్లు ఉంది' అంటూ రకరకాల కామెంట్లు చేస్తున్నారు.

బండ్ల గణేష్ ఇటీవల యంగ్ హీరో మౌళి తనూస్ జపం చేస్తున్న సంగతి తెలిసిందే. మౌళి, శివానీ నాగారం జంటగా నటించిన 'లిటిల్ హార్ట్స్' మూవీ ఘన విజయం సాధించడంతో ' కొడితే నీలా కొట్టాలి రా బాబు దెబ్బ%ా%చంపేశావ్ ఇక దున్నే టాలీవుడ్ నీదే!' అంటూ బండ్ల గణేష్ ట్వీట్ చేశాడు. అంతేకాదు మొన్న ఈ చిత్ర సక్సెస్ మీట్‌కి హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో కొన్ని మాఫియా వ్యవస్థలు మనల్ని బ్రతకనివ్వవు. ఇక్కడ కొంతమందే బాగుంటారు. ఒకరు స్టార్ కమెడియన్ కొడుకుగా పుడతాడు, మెగాస్టార్ బావమరిదిగా ఉంటాడు, ఐకాన్ స్టార్ తండ్రిగా ఉంటాడు. అలాంటి వాళ్లకి లైఫ్ ఈజీగా ఉంటుంది. మిగతా వాళ్లు మాత్రం తమ కష్టంతోనే ముందుకు రావాలి. అదే నిజమైన ప్రయాణం' అని అన్నారు. ఇదే ఈవెంట్లో ఆడియన్స్ ఓజీ ఓజీ అని గోల చేయగా.. పవన్ కళ్యాణ్‌కి ఉండే కోట్లాది మంది భక్తుల్లోనే నేనూ ఒకడిని. అంతకుమించి నాకు వేరే క్వాలిఫికేషన్ లేదు. ఓజీ బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుంది' అని కామెంట్స్ చేశారు.



# నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ

ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీ-వలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ -టె-ల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# కలైమామణి పురస్కారం

తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఏస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90మంది కళాకారులకు ప్రభుత్వం కలై మామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్. జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.



# కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్

ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,